ఈనాడు
శ్రీకాకుళం

మంగళవారం 29 ఆగస్టు 2017 | 16 పేజీలు

విజయ సంబరాలు



ప్రతిష్ఠాత్మకంగా సాగిన కర్నూలు జిల్లా నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో తెదేపా విజయం సాధించటంతో జిల్లా వ్యాప్తంగా పార్టీ శ్రేణులు సోమవారం సంబరాలు చేసుకున్నాయి. శ్రీకాకుళంలోని ఎన్టీఆర్, ఎర్రన్నాయుడి విగ్రహాలకు పూల మాలలు వేసిన ఎంపీ రామ్మోహన్‌నాయుడు, తెదేపా జిల్లా అధ్యక్షురాలు శిరీష, పలువురు నేతలను చిత్రంలో చూడొచ్చు.

16లో

సిక్కోలంతా నీరే!!



సీతంపేట: మెట్టుగూడ జలపాతం హోరు

బూర్జ: మద్రిపాడు సమీపంలో పొలాలను ముంచెత్తిన జలాలు

రాష్ట్రంలో మూడు జిల్లాల్లో భూగర్భజలాలు బాగా పైకొచ్చాయి
అందులో ఒకటి శ్రీకాకుళం
దాదాపు 44 శాతం భూభాగంలో 3 మీటర్ల లోతులోనే ఉన్నాయి!
ఇది కాస్త సంతోషించదగ్గ విషయమే!
అయితే...ఆగకుండా కురుస్తున్న వర్షాలతో
రైతన్నలు అతలాకుతలం అవుతున్నారు
బలహీనంగా ఉన్న గట్లు ఏమాత్రం నిలవలేకపోతున్నాయి
ఎక్కడికక్కడ తెగిపోతున్నాయి
ఫలితంగా వాగులు...మార్గాలు...పొలాలు ఏకమైపోతున్నాయి
జలాశయాలూ గరిష్ఠ నీటి మట్టానికి
చేరి కళకళలాడుతున్నాయి
ఆదివారం రాత్రి, సోమవారం
నాటి వర్షాలకు పెద్దపెద్ద
చెరువులూ నిండాయి
మన్యంలో జలపాతాలు
కనువిందు చేస్తున్నాయి

ఈనాడు - శ్రీకాకుళం -పూర్తి వివరాలు 7 లో

- నిండు కుండలా 'మడ్డువలస'
- నాగావళికి పోటెత్తిన వరద
- భారీ వర్షాలకు పలు చోట్ల గండ్లు

ఆగస్టు 28 సోమవారం



తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్టు

జలాశయ నీటి మట్టం	: 104.90 మీటర్లు
ప్రస్తుత సామర్థ్యం	: 2.465 (టీఎంసీలు)
వస్తున్న నీరు	: 25,939 క్యూసెక్కులు
పాత కుడి ప్రధాన కాలువకు విడుదల	: 106 క్యూసెక్కులు
పాత ఎడమ ప్రధాన కాలువకు	: 414 క్యూసెక్కులు
కుడి ప్రధాన కాలువకు	: 700 క్యూసెక్కులు



మడ్డు వలస జలాశయం

జలాశయ పూర్తి మట్టం	: 65.00 మీటర్లు
చేరిన స్థాయి	: 63.96 (సోమవారం సాయంత్రం)
పూర్తి సామర్థ్యం	: 3.373 టీఎంసీలు
ప్రస్తుత సామర్థ్యం	: 2.4 టీఎంసీలు
ఆయకట్టు	: 24,875 ఎకరాలు

మధ్యపేజీల్లో ఆకాశ గంగ.. సిక్కోల్లో ఆగంగా!

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్

వివరాలు 3వ పేజీలో

ముందుకా... వెనక్కా?



ఇలా ఉండాలి.

డీటీసీ కార్యాలయంలో ప్రస్తుత ట్రాక్

- 'డ్రైవింగ్ ట్రాక్' లేకుండా చోదక పరీక్షలా?
- ఎన్నాళ్లిలా, ..ఎన్నేళ్లిలా!
- నిర్మాణానికి స్థల ఎంపికలోనే కాలయాపన

ప్రస్తుత పరిస్థితి

జిల్లాలో రవాణా వాహనాలు 30 వేలు

తేలికపాటి వాహనాల లైసెన్స్‌కు: డీటీసీ కార్యాలయం ఆవరణ

భారీ వాహనాల లైసెన్స్‌కు: తండ్యాంవలస రోడ్డుపై పరీక్షలు నిర్వహిస్తున్నారు.

న్యూస్‌టుడే-గుజరాతీపేట(శ్రీకాకుళం)

రవాణా శాఖ మంత్రి అచ్చెన్నాయుడిది ఈ జిల్లా

ఆయన ఇటీవలే ఈ శాఖ బాధ్యతలు చేపట్టినా...
సిక్కోలు వాసిగా చేయాల్సింది ఎంతో ఉంది!
అందులో కీలకమైనది...'డ్రైవింగ్ ట్రాక్' ఏర్పాటు!!
రాష్ట్రంలో దాదాపు ప్రతి జిల్లాలో 'ట్రాక్' ఉంది
ఉత్తరాంధ్రలోని మిగిలిన రెండు జిల్లాలో అయిదు 'ట్రాక్'లున్నాయి
సిక్కోలుకే ఎందుకు ఈ దుస్థితంటే సరైన సమాధానం రాదు!
జనం నడిచే దారిపై...వాహనాలు తిరిగే రోడ్డుపైనే
కీలకమైన 'చోదక పరీక్షలు' తూతూ మంత్రంగా
నిర్వహించాల్సిన అగత్యం
ఇక్కడే ఎందుకు?
నేతలు, అధికారులు పట్టించుకోకే
ఇన్నాళ్లూ రోజులు గడిపేశారనే
విమర్శలు వస్తున్నాయి!
ఇకపై లైసెన్స్‌ల నవీకరణకు వచ్చే
భారీ వాహన చోదకులకు ప్రత్యేక
తరగతులు కూడా నిర్వహిస్తామని
ఇటీవల ఆ శాఖ ఉన్నతాధికారులు
చెప్పినంత వరకూ బాగానే ఉన్నా...
సిక్కోల్లో ఎలా చేస్తారనేదే కీలక
ప్రశ్న. రోడ్డు (మిగతా 7వ పేజీలో)



ధ్యాన్‌చంద్...
'నా దేశం తరపున ఆడు. నీకు సకల సౌకర్యాలు కల్పిస్తాను.' అంటూ జర్మన్ నేత హిట్లర్ అంటే ' ఆ సౌకర్యాలు నాకొద్దు. మాతృదేశ విజయమే నాకు అపూర్వం' అంటూ జాతీయ హాకీ క్రీడారత్నం ధ్యాన్‌చంద్ పలికిన మాటలు ఆయనలోని జాతిభక్తికి, క్రీడానురక్తికి ప్రతిబింబాలు.

జిల్లాలో క్రీడలకు అపారమైన వనరులున్నాయి. అందుకు తగ్గట్టుగా రాణించే క్రీడాకారులు కోకొల్లలుగా ఉన్నారు. ప్రోత్సాహం అందిస్తే అద్భుత ప్రతిభ కనబర్చి జిల్లా కీర్తిపతాకాన్ని ప్రపంచానికి చాటిచెప్పగల సమర్థులున్నారు. అయితే లేనిదల్లా క్రీడాకారులకు తగిన ప్రోత్సాహం, సౌకర్యాలు, ఇతరత్రా సాయం. సరైన సాంకేతిక పరమైన సౌకర్యాలు కల్పిస్తే మన క్రీడాకారులు సాధించలేనిది ఏదీ ఉండదు. క్రీడాస్థలిగా విశ్వకీర్తిని సొంతం చేసుకున్న సిక్కోలు పుష్కల క్రీడాపటిమతోపాటు వెతల హారాన్ని తన మెడలో వేసుకుంది. నేడు 'జాతీయ క్రీడా దినం'. ఈ సందర్భంగా 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం.

–న్యూస్‌టుడే, శ్రీకాకుళం (క్రీడలు), పలాస (క్రీడలు), సీతంపేట



సిక్కోలులో విలువిద్య వీరులకూ కొదువలేదు

సత్తా ఉంది.. సత్తువ ఉంది

● ప్రోత్సాహమే కరవు..● సౌకర్యాల లేమితో కుంగుబాటు
● నేడు జాతీయ క్రీడా దినం

మెరునగధీరుడు క్రీడా స్ఫూర్తిప్రదాత



వీరఘట్టం మండలవనరుల కేంద్రంవద్ద ఏర్పాటుచేసిన కోడిరామమూర్తినాయుడు విగ్రహం

శ్రీకాకుళం జిల్లా మారుమూల గ్రామంలో జన్మించిన కోడిరామమూర్తినాయుడు తన కీర్తిప్రతిష్ఠలను విశ్వాంతరాలకు వ్యాపింపజేశారు. ఈయన 1882లో జన్మించారు. 1942లో అస్తమించారు. ఈయన చేసిన సాహసాలు పలువురిని అబ్బురపరిచాయి. నేడు జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా ఈయనను స్మరించుకుందాం.

– వీరఘట్టంగ్రామీణం,న్యూస్‌టుడే

జిల్లాలో అండర్ 14, 17 విభాగాల్లో బాలికలు 10 వేల మంది, బాలురు 14 వేల మంది వరకు ఉన్నారు. అండర్ 19 విభాగంలో బాలురు ఐదు వేల మంది, బాలికలు 3 వేల మంది ఉన్నారు. సీనియర్సు విభాగంలో పురుషులు రెండు వేల మంది, స్త్రీలు 500 మంది వరకు ఉంటారని అంచనా. జిల్లాలో వెయిట్ లిఫ్టింగ్, అథ్లెటిక్సు, బాక్సింగ్, త్రైక్వాండో, కబడ్డీ, వాలీబాల్, బ్యాట్మింటన్, ఖోఖో, బాస్కెట్‌బాల్, విలువిద్య, కుస్తీ, తదితర 32 సంఘాలు(32 క్రీడలు) ఉన్నాయి. కరాటే పోటీల్లో జాతీయ స్థాయిలో రాణించిన వారు 400 మంది వరకు ఉంటారు. జిల్లా నుంచి రాష్ట్ర స్థాయిలోకి వెళ్లేవారైతే లెక్కకు మించి ఉంటారు.

ఇటీవల విజయాలు

కరాటేపోటీల్లో: అంతర్జాతీయస్థాయిలో ముగ్గురు, జాతీయ స్థాయి ఆరుగురు
విలువిద్యలో : జాతీయస్థాయిలో ఎనిమిది మంది
హాకీలో : ముగ్గురు
వెయిట్ లిఫ్టింగ్‌లో : ఒకరు



ఖోఖో ఆడుతున్న క్రీడాకారులు (దాచిన చిత్రం)

లోపాలు ఇవీ...

◆ శాఖల సమన్వయం లేక గతంలో పైకా, ఆర్‌జీకేపే, ఖేలోఇండియా తదితర పేర్లతో కేంద్రప్రభుత్వఆధ్వర్యంలో జరిగిన పోటీల సందర్భంలో పలుచోట్ల సమస్యలు ఉత్పన్నమయ్యాయి. ఇక జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో సుమారు 100 పాఠశాలలకు పూర్తిగా మైదానాలు లేవు. మైదానం ఉన్నవాటిలో కొన్ని అసౌకర్యాల మయంగా ఉండగా, మరికొన్ని పాఠశాలలకు దూరంగా ఉన్నాయి. జిల్లాలో 472 పాఠశాలలకుగాను 371 పాఠశాలకు రూ.5లక్షలు మంజూరు చేసినా కేవలం కేవలం 60మైదానాలలోనే పనులు ప్రారంభమయ్యాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. పోటీలకు గాని, సాధనకు గాని అత్యంత ప్రధానమైన 400మీటర్ల క్రీడావలయం జిల్లాలో ఒక్క కోడిరామ్మూర్తి స్టేడియంలో మాత్రమే ఉంది. జిల్లాలో శిక్షకుల కొరత మరో అడ్డంకి. అథ్లెటిక్స్, కబడ్డీ, టేబుల్‌టెన్నిస్, స్విమ్మింగ్‌లకు శాప్ తరపున శిక్షకులున్నారు. వీరిలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారే అథ్లెటిక్స్ శిక్షకుడు. ఇంతటి క్రీడాప్రాధాన్యమున్న జిల్లాలో ఇంత తక్కువమంది శిక్షకులు ఉండడం క్రీడాకారులకు ఆవేదన మిగుల్చుతోంది. ఇంత వరకూ పూర్తిస్థాయిలో నాణ్యమైన క్రీడాపరికరాలు లేవు. రాష్ట్రస్థాయి పోటీలను నిర్వహించాలంటే ఇతర జిల్లాల నుంచి పరికరాలను తీసుకువచ్చే దుస్థితి ఉంది. జిల్లాలో 472 ఉన్నత పాఠశాలలుండగా..232 మంది పీఈటీలు, 159మంది వ్యాయామవిద్య స్కూలు అసిస్టెంట్లు ఉన్నారు. 23 స్కూలు అసిస్టెంట్లు ఖాళీలున్నాయి.జిల్లాలోని 43 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒక్క కళాశాలలోనూ పీడీ లేకపోవడం వల్ల పాఠశాలల్లో సొంతమైన క్రీడాప్రతిభ కళాశాలల మెట్లెక్కేసరికి నిర్వీర్యమైపోతోంది.

ఇలా చేస్తే మేలు...

వ్యాయామ ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ, క్రీడా మైదానాల అభివృద్ధి చేయడం, కొత్తవి కట్టడం, ప్రాంతీయ క్రీడాపాఠశాలల ఏర్పాటు, క్రీడాకారులకు ప్రత్యేక, ఆధునిక తరహా శిక్షణ, ప్రత్యేక మెనూ, క్రీడాపరికరాలు, దుస్తులు అందజేయాలి. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు వెళ్లేవారికి ఆర్థికం సహకారం చేయాలి.క్రీడావికాస కేంద్రాలు ఏర్పాటు. శాఖలమధ్య సమన్వయం. శాశ్వత ప్రాతిపదికన శిక్షకుల నియామకం. శిక్షకుల పెంపు.



శ్రీకాకుళంలోని కోడిరామ్మూర్తి మైదానం

400మీటర్ల వలయం లేకుంటే 'వికాస'మేదీ?



క్రీడకు మాతృక వంటిది అథ్లెటిక్స్. అథ్లెటిక్స్‌లో శిక్షకున్ని నియమించాల్సిందిగా జిల్లా అథ్లెటిక్స్ సంఘం, రాష్ట్ర సంఘం ద్వారా శాప్ ఎండీని కోరాం. వికాస కేంద్రాలు పూర్తయ్యాక శిక్షకున్ని నియమిస్తామని ఆయన చెప్పారు. క్రీడావికాస కేంద్రాల్లో 200 మీటర్ల క్రీడావలయం అనే నిబంధనను మార్చి తప్పనిసరిగా 400 మీటర్ల వలయాన్ని ఏర్పాటుచేసినప్పుడే ఆ వికాస కేంద్రం ప్రయోజనకారి అవుతుంది. ఉదాహరణకు 2015లో పలాసలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు జరిగినపుడు 400 మీటర్ల ట్రాక్ లేక పడిన ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఇప్పుడు రూ.2కోట్లు వెచ్చించినా అదే పరిస్థితి ఉంటే పాఠశాల మైదానానికి దానికీ తేడా ఉండదు.

- కె.హరిబాబు, రాష్ట్ర సాంకేతిక కమిటి కన్వీనరు, ఆంధ్రప్రదేశ్ అథ్లెటిక్స్ సంఘం

శాశ్వత ప్రాతిపదికన నియమిస్తేనే జవాబుదారీతనం



పాఠశాల మైదానాలను తీర్చిదిద్దే విషయంలో ఇటీవలే జిల్లా కలెక్టరును కలిశాం. ఈ సందర్భంగా ఎంత చిన్న మైదానమున్నా సరే ప్రతిపాదనలు పంపితే నిధులు మంజూరు చేస్తామంటూ ఆయన చెప్పారు. క్రీడావికాస కేంద్రాల ఏర్పాటు పూర్తయితేనే శిక్షకులను నియమిస్తారు. అయితే శిక్షకులను శాశ్వత ప్రాతిపదికన నియమించకపోవడం వల్ల వారిలో జవాబుదారీతనం కొరవడి ఆశించిన లక్ష్యాల సాధనలో విఫలమవుతున్నాం. ఇక జిల్లాలో 28 క్రీడాసంఘాలున్నాయి. వీటిలో కొన్నిమాత్రమే యాక్టివ్‌గా ఉన్నాయి. ఇక రిజిస్ట్రేషన్ కానివి, సంఘాలలో చేరనివి మరికొన్ని ఉన్నాయి. ఆయా సంఘాలకు నోటీసులు పంపుతున్నాం.

- పి.సుందరరావు, ప్రధానకార్యదర్శి, జిల్లా ఒలింపిక్ సంఘం

క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు



క్రీడాకారులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నాం. జిల్లా కేంద్రంలోని కోడిరామ్మూర్తి స్టేడియాన్ని రూ.15 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. జిల్లాలోని ఎచ్చెర, రాజాం, నరసన్నపేట, పలాస, ఇచ్ఛాపురంలలో ఒక్కో చోట రూ.2 కోట్లతో క్రీడా వికాస్ కేంద్రాలు మంజూరయ్యాయి. ప్రతి నియోజకవర్గంలో ఒక గ్రీన్‌ఫీల్డ్ స్టేడియంల నిర్మాణం చేపట్టాం. పాఠశాలల్లోని క్రీడా మైదానాలు ఉపాధి హామీ ద్వారా అభివృద్ధికి చర్యలు చేపట్టాం. క్రీడాకారులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నాం.

-బి.శ్రీనివాసకుమార్, డీఎస్‌డీవో, శ్రీకాకుళం

గూడ్సు రైలు నుంచి విడివడిన చివరి వ్యాగన్

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలసలోని శ్రీకాకుళం రోడ్డు రైలు నిలయం సమీపంలోని ఊసవానిపేట రైల్వే లెవెల్ క్రాసింగ్ వద్ద సోమవారం మధ్యాహ్నం పలాస నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న గూడ్సు రైలు నుంచి ఆకస్మికంగా చివరి వ్యాగన్‌తో పాటు గార్డు పెట్టె విడిపోయింది. దీంతో అక్కడే నిలిచిపోగా వెంటనే దీన్ని గమనించిన లెవెల్ క్రాసింగ్ గేటు కాపలాదారుడు గేటును మూసివేశాడు. రైల్వే గార్డు అధికారులకు ఈ మేరకు సమాచారం అందించారు. దీంతో శ్రీకాకుళం రోడ్డు రైలు నిలయంలో గూడ్సు రైలును నిలిపి, మరలా వెనుకకు పంపించారు. దీంతో రైల్వే సిబ్బంది 20 నిమిషాల్లో గూడ్సు రైలుకు లింకు ద్వారా వ్యాగన్‌తో పాటు గార్డు పెట్టెను తగిలించడంతో తిరిగి రైలు వెళ్లిపోయింది.



గూడ్సు రైలు, వ్యాగన్ మధ్య లింకు తెగిపోవడంతో నిలిచిన వ్యాగన్, గార్డు పెట్టె

రెండు గంటలకు పైగా 'కోణార్క్' నిలిపివేత

సోంపేట, న్యూస్‌టుడే: మందస- బారువ రైల్వే స్టేషన్‌ల మధ్యలో గూడ్స్ రైలింజన్‌లో ఏర్పడిన సాంకేతిక లోపంతో సోంపేట మండలం బారువ రైల్వేస్టేషన్ (కొర్లాం) వద్ద కోణార్క్ ఎక్స్‌ప్రెస్ రెండు గంటల మేర నిలిచిపోయింది. బారువ రైల్వే స్టేషన్‌కు 6.50 గంటలకు చేరిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్ అదే మార్గంలో అంతకుముందు వెళ్లిన గూడ్స్ రైలు నిలిపి ఉంచడంతో 8.40 నిమిషాల వరకు ఆపేశారు. కోణార్క్ ఎక్స్‌ప్రెస్‌కు సోంపేట తరువాత పలాసలో మాత్రమే నిలుపుదల చేసే అవకాశం ఉంది. అయితే రైల్వే లైన్ పరంగా క్లియరెన్స్ లేకపోవడంతో రైలు కదల్లేదు. సమస్యను పలాస రైల్వే అధికారులకు తెలియజేసి వేరొక ఇంజన్ తీసుకొచ్చి గూడ్స్ రైలుని మందస రైల్వే స్టేషన్ వరకు తీసుకు వెళ్లిన తరువాత ఎట్టకేలకు కోణార్క్ కదిలింది. బారవ స్టేషన్‌లో రెండు గంటల మేర బండి నిలిపివేయడంతో స్టేషన్‌లో పూర్తిస్థాయిలో విద్యుద్దీపాలు, కనీసం మంచినీటి వసతి లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.



బారువ రైల్వేస్టేషన్ వద్ద నిలిచిన కోణార్క్ ఎక్స్‌ప్రెస్

వినాయక నిమజ్జనంలో అపశ్రుతి



ప్రమాదం జరిగిన ప్రాంతం



వంశధార ఎడమ కాలువలో ఒకరి మృతి



పి.వెంకటేష్ (పాత చిత్రం)

హిరమండలం, న్యూస్‌టుడే : వినాయక నిమజ్జనం సమయంలో ఓ వ్యక్తి పొరపాటున వంశధార కాలువలో జారిపడి మృతి చెందిన సంఘటన మండలంలోని సుభలయ గ్రామంలో చోటు చేసుకుంది. సుభలయ కూడలిలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని ఆదివారం రాత్రి వంశధార ఎడమ కాలువలో నిమజ్జనం చేసేందుకు యువకులు ఊరేగింపుగా తీసుకెళ్లారు. వినాయక నిమజ్జనం అనంతరం అందరూ తిరిగి వస్తుండగా గ్రామానికి చెందిన పి.వెంకటేష్(32) కాలుజారి కాలువలో పడ్డాడు. ఈసమయంలో కాలువలో 1200 క్యూసెక్కులు నీరు ప్రవహిస్తుండడంతో కాలువలో కొట్టుకుపోయాడు. చీకటి కావడంతో ఈ ప్రమాదాన్ని ఎవరూ గమనించలేదు. ఆ తర్వాత తమతోపాటు వచ్చిన వ్యక్తి కనిపించక పోవడంతో కాలువలో కొట్టుకుపోయి ఉంటాడని భావించి నిమజ్జనం చేసిన ప్రదేశంలో గాలించారు. ప్రమాదం జరిగిన సమయంలో రాత్రి చీకటి కావడం, కుండపోత వర్షం కురవడంతో గాలింపు చర్యలకు అంతరాయం కలగడంతో ఆపేశారు. సోమవారం ఉదయం భగీరథపురం సమీపంలో వెంకటేష్ మృత దేహాన్ని స్థానికులు గుర్తించారు. వెంకటేష్ వంశధార కన్‌స్ట్రక్షన్ డివిజన్‌లో నాలుగో తరగతి ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయనకు భార్య విజయలక్ష్మి, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తె ఉన్నారు. ఈయన మృతిపై వంశధార ఈఈ, డీఈఈలు, ఏఈలు, కార్యాలయం ఉద్యోగులు, సుభలయ గ్రామం యువత సంతాపం తెలిపారు. వెంకటేష్ భార్య ఫిర్యాదు మేరకు ఎస్సై కె.వెంకటేశ్వరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న వెంకటేష్ భార్య పిల్లలు

రహదారి ప్రమాదంలో మరొకరు మృతి



అసిరప్పడు (దాచిన చిత్రం)

నరసన్నపేట, జలుమూరు, న్యూస్‌టుడే: జమ్ము సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రహదారి ప్రమాదంలో మృతుల సంఖ్య రెండుకు చేరింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తాన్ని అశిరప్పడు (68) సోమవారం ఉదయం మృతి చెందారు. గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో జలుమూరు మండలం టెక్కలిపాడు పంచాయతీ శివారు గ్రామం గొల్లపేటకు చెందిన పాసి గణేష్ అక్కడక్కడే మృతి చెందిన విషయం తెలిసిందే. ఇదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తాన్ని అశిరప్పడు, తాన్ని గంగయ్యను శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. మరింత మెరుగైన వైద్యం కోసం సోమవారం కుటుంబసభ్యులు రిమ్స్ నుంచి అశిరప్పడును నరసన్నపేటలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తుండగా మృతిచెందారు. అశిరప్పడికి భార్య నూకమ్మ, ఐదుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రమాదానికి కారణమైన వాహనం కోసం పోలీసులు గాలిస్తున్నారు. పర్లాఖెముండి వైపు నుంచి నరసన్నపేట వైపు వస్తున్న వ్యాను ఢీకొని ఉంటుందని అనుమానిస్తున్నారు. కేసును ఏఎస్ఐ రమేష్‌బాబు దర్యాప్తు చేస్తున్నారు.

గొర్రెపిల్ల వెతికేందుకు వెళ్లి..

గొర్రెల మందలోని ఓ గొర్రెపిల్లను వెతికేందుకు వెళ్లిన అశిరప్పడు రహదారి ప్రమాదానికి గురయ్యాడని కుటుంబసభ్యులు చెబుతున్నారు. గణేష్, అశిరప్పడు మృతితో గొల్లపేట శోకసంద్రమైంది. రెండు మృతదేహాలకు గ్రామంలో సోమవారం అంత్యక్రియలు నిర్వహించారు.

ఇరాక్‌లో జిల్లావాసి మృతి



కాశీరావు (దాచిన చిత్రం)

సంతబొమ్మాళి, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం లక్కివలస పంచాయతీ పిట్టవానిపేటకు చెందిన తూలు కాశీరావు(48) ఇరాక్‌లో మృతిచెందారు. ఓ పరిశ్రమలో కూలీగా పనిచేస్తున్న ఆయన ప్రమాదవశాత్తూ మృతిచెందినట్లు సర్పంచి శ్రీరంగం రాజులు తెలిపారు. ఈయనకు భార్య దుర్గమ్మ, ముగ్గురు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. నాలుగురోజుల కిందట సెప్టిక్ ట్యాంకులో పడి మృతిచెందినట్లు అక్కడే ఉన్న ఈప్రాంతానికి చెందిన స్థానికులు చెప్పారని ఆయన తెలిపారు. మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు కలెక్టర్, ఎంపీకి విన్నవించామన్నారు.

గోవుల అక్రమ రవాణాపై కేసు నమోదు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఓ మినీ వ్యాన్‌లో 16వ జాతీయ రహదారిపై అక్రమంగా తరలిస్తున్న గోవులను గుర్తించిన గో సంరక్షణ సభ్యులు విశాఖపట్నం జిల్లా ఆనందపురం పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా బుడుమూరు నుంచి వేరే ప్రాంతానికి మినీ వ్యాన్‌లో తరలిస్తున్న 10 గోవులను విజయనగరం ప్రాంతానికి చెందిన గోసంరక్షణ సొసైటీ సభ్యులు వెల్లంకి వద్ద గుర్తించారు. మినీవ్యాన్ డ్రైవర్‌ను గోసంరక్షణ సభ్యులు ప్రశ్నించగా ఎటువంటి ఆధారాలు చూపకపోవడంతో అక్రమ తరలింపుగా గుర్తించి సొసైటీకి చెందిన యాని కృష్ణ సంబంధిత వ్యక్తిపై ఫిర్యాదు చేయడంతో గోవులను, మినీ వ్యాన్‌ను అదుపులోకి తీసుకొని, కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గణేష్ వెల్లడించారు. గోవులను సింహాచలంలోని గోశాలకు తరలించినట్లు ఆయన పేర్కొన్నారు.

నిజం! ఇది ఆర్డీవో కార్యాలయమే!!

జలమయంగా మారిన భవనం

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అల్పపీడన ప్రభావంతో కురుస్తున్న భారీగా వర్షాల కారణంగా జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలోని ఆర్డీఓ కార్యాలయం జలమయమైంది. పురాతన భవనం కావడం, మరమ్మతులు చేయకపోవడం వల్ల పరిపాలనాధికారి కార్యాలయంలోని పైకప్పు నుంచి వర్షపు నీరు పడుతోంది. ఉద్యోగులు నీటిలోనే బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. కలెక్టర్ కార్యాలయంలోనే ఆర్డీఓ కార్యాలయం ఉన్నప్పటికీ మరమ్మతులు చేయాల్సి వచ్చినపుడు ఈ కార్యాలయం వైపు కన్నెత్తి చూడకపోవటంతో చిన్నపాటి వర్షానికీ వర్షం నీరు కారి అధ్వానంగా మారుతోంది.





ఆర్డీఓ కార్యాలయంలో నిలిచిన నీరు



ప్రమాదకరంగా ఉన్న పైకప్పు

ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు

ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్

విశాఖపట్నం: ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఎక్స్‌పోర్ట్ - ఇంపోర్ట్ బిజినెస్ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు.

ఫీజు : రూ. 9500/-

శిక్షణ కాలం: 3 రోజులు (సెప్టెంబరు 1, 2, 3 తేదీలు)

సమయం: ఉదయం 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు.

శిక్షణ స్థలం : డాల్ఫిన్ హోటల్, డాబా గార్డెన్స్, విశాఖపట్నం.

● రిజిస్ట్రేషన్లకు చివరి తేదీ ఈ నెల 31. వివరాలకు 8008500280, 9618775577 నంబరులో ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సంప్రదించవచ్చు.

ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు VSP2 అని స్పేస్ ఇచ్చి మీ పూర్తి పేరు టైప్‌చేసి 56263579 కు SMS చేయండి. ఉదా: VSP2 B.SRINIVAS

ఉరి వేసుకొని యువకుడు మృతి

గురవాంలో విషాదం



కొట్టిశ జగన్ (పాతచిత్రం)

రాజాం, న్యూస్‌టుడే: భార్య, ఇద్దరు పిల్లలు..చక్కటి కుటుంబం! సాఫీగా సాగిపోతున్న జీవితంలో ఏ ఒడుదొడుకులు వచ్చాయో.. ఏ కష్టం వచ్చిందో తెలియదు.. ఆ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామానికి సమీపంలోని మామిడి వనవంలోకి వెళ్లి మామిడి చెట్టుకు ఉరివేసుకున్నాడు. క్షణాల్లో ప్రాణాలు వదిలాడు. సంతకవిటి పోలీసులు, మృతుని బంధువులు చెప్పిన వివరాలు ప్రకారం..

రాజాం మండలం గురవాం గ్రామానికి చెందిన కొట్టిశ జగన్ (32) సోమవారం ఉరి వేసుకొని మృతి చెందాడు. రాజాం నగరపంచాయతీ పరిధిలోని పొనుగుటివలస రహదారి సమీపంలోని మామిడి వనంలో మామిడి చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందినట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. జగన్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. భార్య ఉమా, పిల్లలు ముఖేష్, ఈశ్వరి ఉన్నారు. భర్త మృతితో భార్య, పిల్లలు కన్నీరు మున్నీరయ్యారు. సమాచారం అందుకున్న సంతకవిటి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రాజాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. జగన్ కారు, ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేస్తుంటాడు. మంచి నైపుణ్యం ఉన్నా ఇతనికి ఎవరూ అవకాశం ఇవ్వకపోవడంతో కొన్ని రోజులుగా ఆవేదనతో సతమతమవుతున్నాడు. సోమవారం ఉదయం 6గంటలకు ఇంటి నుంచి బయటకు వచ్చేసి రాజాం పట్టణ సమీపంలోని మామిడి వనానికి చేరుకున్నాడు. నిర్జీవ ప్రాంతానికి వెళ్లి మామిడి చెట్టుకు కొబ్బరితాడుతో ఉరి వేసుకున్నాడు. ఉరి వేసుకున్న తాడు సమీపంలో దొరికిందా? లేక తనతో పాటే తెచ్చుకున్నాడా? అన్న దానిపైనా పోలీసులు ఆరా తీశారు. మంచి వ్యక్తిగా అందరిలో మదిలిన వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడంతో బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ మృతితో భార, పిల్లలు రోడ్డున పడ్డారు. సంతకవిటి ఎస్సై ఎస్.చిరంజీవి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ దుర్మరణం



కళావతి (దాచిన చిత్రం)

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలో సోమవారం జరిగిన రహదారి ప్రమాదంలో డొంకలపర్త గ్రామానికి చెందిన చందక కళావతి (50) అనే మహిళ మృతి చెందింది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గత కొద్ది రోజులుగా ఆమె భర్త సత్యం అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆయనకు మెరుగైన వైద్యం అందించేందుకు విశాఖపట్టణం వెళ్లేందుకు సోమవారం ఉదయం 5 గంటలకు బయలుదేరారు. వారి చిన్న కుమారుడు సింహాచలం ద్విచక్ర వాహనంపై డొంకలపర్త నుంచి తల్లి దండ్రులను పాలకొండ బస్టాండ్‌కు తీసుకువెళ్తున్నాడు. ఆ సమయంలో డొంకలపర్త-పాలకొండ మధ్య ప్రధాన రహదారిలో ఎస్‌వీడీ కల్యాణ మండపం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆటో రహదారి పక్కగుండా నడిచి వెళ్తున్న వారిని తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ముగ్గురూ రహదారిపైన పడ్డారు. దీంతో రహదారికి కళావతి తల వెనుకభాగం తగలడంతో తీవ్రంగా గాయపడింది. వెంటనే దగ్గరలో ఉన్న పాలకొండ ఏరియా ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యాధికారులు మెరుగైన వైద్యం కోసం శ్రీకాకుళం ఆసుపత్రికి పంపించగా మార్గం మధ్యలో ఉండగానే ఆమె మృతి చెందింది. అనారోగ్యంతో బాధపడుతున్న భర్తకు మెరుగైన వైద్యం చేయించేందుకు విశాఖపట్టణంలోని ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా ఆమె ప్రమాదానికి గురై మృతి చెందిన సంగతి తెలియడంతో కుటుంబ సభ్యులతో పాటు బంధువులు బోరున విలపించారు. ఆమె మృతితో డొంకలపర్తలో విషాదఛాయలు అలుముకున్నాయి.

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 93; డ్రెస్డ్: 141; స్కిన్‌లెస్: 161; **వెన్‌కాబ్:** లైవ్: 96; డ్రెస్డ్: 134; స్కిన్‌లెస్: 156, **సుగుణ:** లైవ్ 97; డ్రెస్డ్: 141; స్కిన్‌లెస్: 165.

ఇచ్ఛాపురం

తెరపై ఈనాడు

★ ఇచ్ఛాపురం : ఎల్‌మార్క్స్ సినిమా శ్రీమణికంఠ), వివేకం, పూర్ణ - లై ★ సోంపేట : శ్రీనివాస - జయ జానకి నాయక, శివ - వి.ఐ.పి.2 ★ కవిటి : మహాలక్ష్మి - వివేకం, అశోక్ - నేనే రాజు నేనే మంత్రి

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కొనసాగుతున్న దీక్షలు

కంచిలి, న్యూస్‌టుడే: అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ గ్రామ రెవెన్యూ సహాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. సోమవారం మండల రెవెన్యూ కార్యాలయం వద్ద సంఘ నాయకులు కె.శ్యామలరావు, కె.రమేష్, మోహన్‌నాయకో, బైగారి, కురయ్య తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించిన దీక్షలకు వైకాపా నాయకుడు ఇప్పిలి కృష్ణారావు సంఘీభావం తెలిపారు. వీఆర్‌ఏల న్యాయమైన కోర్కెలు వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.



వర్షంలోనూ రిలే దీక్షలలో వీఆర్‌ఏలు

గాంధీపార్కు (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: న్యాయమైన తమ డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించి, తమ కుటుంబాలను ఆదుకోవాలని ఇచ్ఛాపురం గ్రామ రెవన్యూ సహాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇక్కడ తహసీల్దారు కార్యాలయ ఆవరణలో వీఆర్‌ఏలు చేస్తున్న రిలే నిరాహార దీక్ష మూడోరోజుకు చేరుకుంది. సోమవారం ఉదయం సంఘంలోని మహిళలు దీక్ష చేపట్టారు. వర్షం వస్తున్నా శిబిరాన్ని దాటి వెళ్లలేదు. వేతనాల సవరణ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘ అధ్యక్షులు బాడాన సింహాద్రి, తదితరులు పాల్గొన్నారు.

ఆడుతూ.. ఆడిస్తూ..

- గ్రామీణ క్రీడకు మెరుగులు దిద్దుతున్న యువకులు
- ఉచిత శిక్షణతో ఆదర్శంగా నిలుస్తున్న వైనం
- నేడు జాతీయ క్రీడా దినోత్సవం



క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్న జయరామ్

కవిటి, న్యూస్‌టుడే : ఉద్దానంలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవలేదు. నాలుగు దశాబ్దాలుగా వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, షటిల్ బ్యాడ్మింటన్ తదితర క్రీడల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో ప్రాతినిధ్యం వహించిన వారు ఎంతో మంది ఉన్నారు. ప్రతిభ ఉన్నప్పటికి దానికి సానపెట్టి వెలుగులోకి తీసుకువచ్చే సౌకర్యాలు లేక గ్రామీణ క్రీడాకారులు మరుగు పడి పోయారు. సరైన ప్రోత్సాహం, శిక్షణ, మార్గనిర్దేశకులు లేక చాలామంది క్రీడాకారులు మధ్యలోనే ఆటకు స్వస్తి పలికారు. కొంతమంది మాత్రం ఆట వదల్లేక మళ్లీ ఆడుతూ ఆడిస్తున్నారు. అనుభవాలు నేర్పిన గుణపాఠాలతో ముందు తరానికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారు కవిటి, ప్రగడపుట్టుగకు చెందిన ఇద్దరు యువకులు. ప్రోత్సాహం లేక వెలుగులోకి రాలేకపోయిన కుంగుబాటుకు లోనుకాకుండా తమ లాంటి పరిస్థితి ఎవ్వరికీ రాకూడదు అని నిశ్చయించుకున్నారు. ఆటపై ఉన్న మమకారంతో జూనియర్లకు షటిల్, బ్యాడ్మింటన్, వాలీబాల్‌లలో ఉచిత శిక్షణ ఇస్తూ ప్రోత్సహిస్తున్నారు. నేడు క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని తాము ఆడలేక పోయిన ఇతరుల ఆటకు మెరుగులు దిద్దుతున్న ఆ యువకులపై 'న్యూస్‌టుడే' కథనం..

ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తూ..

కవిటికి చెందిన **తమరాల జయరామ్** షటిల్ బ్యాడ్మింటన్‌లో ఉచిత శిక్షణ ఇస్తూ ఎంతో మందిని జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. జయరామ్ కూడా గతంలో సింగిల్స్, డబుల్స్ విభాగంలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించారు. సరైన ప్రోత్సాహం లేకపోవడంతో పాటు కుటుంబ కారణాల వల్ల ఆటకు దూరమయ్యారు. కాని ఆటపై మమకారాన్ని విడిచిపెట్టలేక పోయాడు. సహచరులతో కలిసి కవిటిలో ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు కృషి చేశారు.



ఏడెనిమిదేళ్లుగా సీజన్లతో సంబంధం లేకుండా ఉచిత శిక్షణ ఇస్తున్నారు. ఉషోదయ షటిల్, బ్యాడ్మింటన్ సంఘాన్ని ఏర్పరిచి అందులో ముఖ్య సభ్యుడుగా ఉంటూ.. ఏటా వేసవిలో 20 రోజుల పాటు ప్రత్యేక శిక్షణా శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. జయరామ్ దగ్గర శిక్షణ తీసుకున్న యువకులు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు.

ఆసక్తితో ఆడిస్తున్నారు



ప్రగడపుట్టుగకు చెందిన **బడ్డ యుగంధర్.** వాలీబాల్‌లో శ్రీకాకుళం జిల్లా జట్టుకు ప్రాతనిధ్యం వహించారు. రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉన్నప్పటికీ కుటుంబ కారణాల దృష్ట్యా ఆటను మధ్యలో ఆపేయాల్సి వచ్చింది. అయితే ఆటపట్ల ఉన్న ఆసక్తితో జిల్లా వాలీబాల్ సంఘ పెద్దలు సుందరరావు మాష్టారు టి. రామజోగినాయుడు తదితరుల సహకారంతో గ్రామీణ క్రీడాకారులకు ఉచిత శిక్షణ ఇస్తున్నారు. యుగంధర్ వద్ద శిక్షణ తీసుకున్న వారిలో 30 మంది యువకులు జిల్లా జట్టుకు 12 మంది రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్యం వహించారు. పైకాతో పాటు జూనియర్స్, సబ్ జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో జిల్లా, రాష్ట్ర జట్టులకు ఎంతో మంది ప్రాతినిధ్యం వహించడం వెనుక యుగందర్ కృషి దాగివుంది. అలాగే క్రీడా పాఠశాలకు ఎంపికలు, క్రీడా కోటాలో ఉద్యోగాలు, సాధించినవారు ఉన్నారు. జాతీయ జట్టుకు ఎంపిక చేసేలా శిక్షణ ఇవ్వడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు యుగంధర్ తెలిపారు.



యుగంధర్ పర్యవేక్షణలో సాధన చేస్తున్న విద్యార్థులు

నైపుణ్యం పెంపొందించుకోవాలి

సోంపేట, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే నైపుణ్యాలు పెంపొందించుకోవాలని, దీంతో ఎక్కడైనా రాణించేందుకు అవకాశం ఏర్పడుతుందని సంస్కారభారతి కళాశాలల ఛైర్మన్ వై.దేవరాజు సూచించారు. సోమవారం కళాశాలల ఆవరణలో ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సంస్థ మేనేజర్ గోవిందరావు, శ్రీనివాసరావు, శిక్షకురాలు మహలక్ష్మి, కో-ఆర్డినేటర్ పృథ్వి, కళాశాలల ప్రిన్సిపల్స్ కవిబాబు, కుపేంద్రుడు, ఏవో పాపారావు పాల్గొన్నారు.

సమస్యలపై స్పందించాలి

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : అధికారులంతా సమస్యలపై స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఎంపీడీవో చిరంజీవి అన్నారు. కవిటిలో ఫిర్యాదుల విభాగంలో ఈవోపీఆర్డీ సుదర్శనరావుతో కలసి ఆయాశాఖల అధికారులతో సమీక్షించారు. కార్యదర్శులు గ్రామస్థాయి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. రెవెన్యూ, వెలుగు, గృహ నిర్మాణ, ఉపాధిహామీ పథకం తదితర శాఖలలో అధికారులు ప్రజలకు చేరువుగా ఉండాలన్నారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణ లక్ష్యాలు అధిగమించాలన్నారు.

ఆటో బోల్తా.. ఇద్దరికి గాయాలు

కంచిలి, న్యూస్‌టుడే: సోంపేట- కంచిలి రైల్వే పైవంతెన మలుపు వద్ద ఆటో బోల్తా పడిన ఘటనలో ఇద్దరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. సోంపేట నుంచి కంచిలికి వేగంగా వెళుతున్న క్రమంలో మలుపు వద్ద చోదకుడు నియంత్రించలేక బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ప్రయాణిస్తున్న బూరగాం గ్రామానికి చెందిన చల్లా శాంతారావు, బాసుబంజరి గ్రామానికి చెందిన బి.కృష్ణమూర్తికి తీవ్ర గాయాలయ్యాయి. బాధితులు సోంపేట ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కంచిలి ఎస్.ఐ. సి. హెచ్.ప్రసాద్ తెలిపారు.

విద్యుదాఘాతంతో మరొకరికి..

కంచిలి, న్యూస్‌టుడే: పొలంలో వేలాడుతున్న విద్యుత్తు తీగలు తాకడంతో రైతుకు తీవ్ర గాయాలయ్యాయి. ముండల గ్రామానికి చెందిన కిడ్డుప్రధానో సోమవారం ఉదయం వ్యవసాయ పనులు చేసుకొని ఇంటికి వస్తుండగా ప్రమాదం జరిగింది. చికిత్స నిమిత్తం సోంపేట సామాజిక ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో బ్రహ్మపుర ఆసుపత్రికి రిఫర్ చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

ఉత్సాహంగా పోటీలు

ఈదుపురం (న్యూస్‌టుడే), న్యూస్‌టుడే: ఈదుపురం ఆశివీధిలోని శ్రీవినాయక పూజ, శ్రీభేతాత యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లాస్థాయి ప్రహేళిక (క్విజ్), వ్యాసరచన పోటీలను నిర్వహించారు. సుమారు వంద మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. వ్యాసరచన పోటీల్లో డొంకూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పులకల తిరుపతి ప్రథమ, తోటూరు సత్యసాయి విద్యాలయ విద్యార్థిని ప్రణతి రెండో బహుమతిని గెలుచుకున్నారు. క్విజ్ పోటీల్లో నెలవంక జడ్పీ ఉన్నత పాఠశాల, కవిటి ఎస్‌వీజె, సోంపేట ఎస్‌వీడీటీ విద్యార్థులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ ఉపసర్పంచి నర్తు వరప్రసాద్, డి.నీలాద్రి భేతాళ యువజన సంఘ సభ్యులు ఆశి మోహనరావు (క్విజ్‌మాస్టర్), రాయపూడి యాదవరావు, రాయపూడి దేవరాజు, ఆశి రామకృష్ణ, ఆశి హరికృష్ణ, అంబటి ఈశ్వరరావు, దువ్వు మూర్తిరాజు, ఆశి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఆందోళన

మండపల్లి (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: మండలం బాలకృష్ణాపురం, మండపల్లి ప్రాంతాల్లో స్వర్ణరకం వరిని సాగుచేస్తున్న రైతులు ఆందోళన చెందుతున్నారు. ఈ ప్రాంతాల్లో పంటకు ఎక్కువగా అగ్గితెగులు సోకడం వల్ల పంట దెబ్బతింటోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం ఈ విషయమై మండల వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి మాట్లాడుతూ ప్రాథమిక దశలో తెగులు ఉంటే కార్బండేజిమ్ రెండు గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు. తెగులు మరీ ఎక్కువగా ఉంటే డ్రైసైక్లోజోల్ మందును 0.6గ్రాములను లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. ఏ దశలోనైనా ఎకరాకు 200లీటర్ల మందును వేయాల్సి ఉంటుందని ఏవో సూచించారు.

నేడు పొలం పిలుస్తోంది

ఇచ్ఛాపురం నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల రైతుల ప్రయోజనాల కోసం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మంగళవారం పొలం పిలుస్తోంది ప్రత్యేక కార్యశాల నిర్వహిస్తున్నట్లు ఏవో తెలిపారు. ఈ కార్యక్రమానికి సోంపేట వ్యవసాయశాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఏడీ, అన్ని మండలాల అధికారులు పాల్గొంటారని చెప్పారు. రైతులు కూడా హాజరై తాము ఎదుర్కొంటున్న సాగు ఇబ్బందులకు పరిష్కారం పొందవచ్చునని వివరించారు. తెగుళ్లు, పురుగుకాటు లక్షణాలు కనిపిస్తే, ఆయా వరిపంట మొక్కలను కార్యశాలకు తీసుకురావాలని ఏవో నర్సింహమూర్తి సూచించారు.

ఆత్మస్థైర్యమే విజయానికి బాట

రాజపురం (కవిటిగ్రామీణం), న్యూస్‌టుడే : ఆత్మస్థైర్యమే విజయానికిబాట అని స్వామి బాలబ్రహ్మానంద సరస్వతి అన్నారు. సోమవారం రాజపురం ఆదర్శ పాఠశాల విద్యార్థులకు పరీక్షల్లో విజయం సాధించడానికి సూచనలు చేశారు. ప్రధానంగా విద్యార్థులు ఆత్మస్థైర్యం, సంకల్పసిద్ధి కలిగి ఉండాలన్నారు. అపజయాలను విజయాలుగా మలచుకోవాలన్నారు. దేశ సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షిస్తూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శారదమ్మ, ఉపాధ్యాయ బృందం దశరథ, కుమారస్వామి పాల్గొన్నారు.

తల్లిదండ్రులు బాధ్యత వహించాలి



సమీక్షిస్తున్న అధికారులు

లొద్దపుట్టి (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థి ఒత్తిడికి గురికాకుండా, కాలాన్ని వృథా చేయకుండా చదువుకునేందుకు పూర్తి అవకాశం కల్పించాలని, అందుకు తల్లిదండ్రులూ బాధ్యత వహించాలని లొద్దపుట్టి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ.రమణరాజు పేర్కొన్నారు. సోమవారం పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు జె.తులసయ్య, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం

చంద్రన్న వైద్యసేవల సమాచారం

సోంపేట, న్యూస్‌టుడే: చంద్రన్న వైద్యసేవల సంచార వాహనం ద్వారా మంగళవారం ఎం.ఎస్.పల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ద్వారా కంచిలి మండలంలో కేశరిపడ, భిన్నలకొత్తూరు, ఎక్కల గ్రామాల్లో వైద్య సేవలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

లోతట్టు ప్రాంతాలు జలమయం

● పొంగిపొర్లుతున్న కాల్వలు, చెరువులు ● పంటలను ముంచెత్తిన వరదనీరు



వరద ముంపులో పలాసపురం, లక్కవరం పంట పొలాలు

సోంపేట, న్యూస్‌టుడే : ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. చెరువులు, కాల్వలు పొంగిపొర్లుతున్నాయి. ఆదివారం రాత్రి నిరంతరాయంగా కురిసిన వర్షానికి మహేంద్రగిరుల నుంచి వరదనీరు ఎక్కువగా వస్తోంది. కంచిలి మండలం సాగరాల మిగులనీరు పుణ్యస్త్రీగెడ్డ ద్వారా ప్రవహిస్తూ పంట పొలాలను ముంచెత్తుతోంది. అదేవిధంగా ఏటిబట్టి, బీలబట్టి ద్వారా చేరిన వరదనీరంతా చేరి బీల ప్రాంతం సాగరంలా కనిపిస్తోంది. సోంపేటలో సోమవారం 6 సెం.మీ. వర్షపాతం నమోదైనట్లు అధికారులు తెలిపారు.

నీటమునిగిన పంట పొలాలు

బేసిరామచంద్రపురం పెద్దచెరువు, ముకుందసాగరంల నుంచి వచ్చిన నీరు కంచిలి, సోంపేట మండలాల పరిధి పొలాలకు నష్టం కలిగించింది. భారీ వర్షంతో కొర్లాం శివాలయం చెరువుకి చేరిన నీరు జాతీయ రహదారి మీదుగా ఇళ్ల మధ్యకు చేరింది. చెరువు నుంచి మిగులునీరు వెళ్లేందుకు మార్గం లేకపోవడంతో సమీప గృహాలు ముంపునకు గురయ్యాయి. బీలలో చేరిన వరదనీటితో బారువ, పలాసపురం, బెంకిలి, జింకిభద్ర, రుషికుద్ద, ఇసకలపాలెం, గొల్లగండి, మాణిక్యపురం తదితర పంచాయతీలకు సంబంధించి ఐదువేల ఎకరాల పంట పొలాలు ముంపు బారిన పడ్డాయి. బీలబట్టి ద్వారా ప్రవహించాల్సిన వరదనీరు కాల్వలో పూడిక పేరుకుపోవడంతో పొలాలు నీటమునిగాయి. పాలవలస- బూరగాంల మధ్య భాగంలో రైల్వే ట్రాక్‌కు ఇరువైపులా ఉన్న పొలాల్లో నీరు చేరింది. కొర్లాంలో వరదనీటి బాధితులను ఆదుకోవాలని స్థానికులు కోరారు. భారీ వర్షాలకు ఎలాంటి నష్టం జరిగినా తమకు తెలియజేయాలని సోంపేట తహసీల్దార్ రొక్కం శ్రీనివాసరావు సూచించారు.



కొర్లాంలో నివాస గృహాల్లో చేరిన వరదనీరు



జాతీయ రహదారిపై ప్రవహిస్తున్న కొర్లాం శివాలయం చెరువునీరు

మహేంద్రతనయకు జలకళ

సోంపేట, న్యూస్‌టుడే : ఎగువభాగంలో కురుస్తున్న భారీ వర్షాలకు మహేంద్రతనయకు భారీగా వరదనీరు చేరుతోంది. రెండ్రోజుల క్రితం వరకు నీరు లేక బోసి పోయిన మహేంద్రతనయ ఎగువ భాగంలో కురుస్తున్న వర్షాలకు జలకళ సంతరించుకుంది. ఎప్పుడు ఇసుక తిన్నెలకే పరిమితమయ్యే టి.శాసనాం పరిధి ఉద్దానం మంచినీటి ప్రాజెక్టు బావుల వద్దకు పైలిన్ తుపాన్ తరువాత పెద్ద ఎత్తున వరదనీరు చేరడం గమనార్హం. అయితే మూలపొలం గ్రోయిన్ నిర్మాణం పూర్తిచేయక పోవడంతో నదిలో చేరుతున్న నీరంతా నేరుగా సముద్రంలో కలుస్తోంది.

ఎడతెరపిలేని వర్షం

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం మండలంలోని అన్నదాతలను మిశ్రమ అనుభూతికి గురి చేస్తోంది. ఈ వర్షం మెట్టు ప్రాంతంలోని రైతులకు ఊరట కలిగిస్తుండగా పుటియాదళ బీలప్రాంతాల్లోని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే మండలంలోని లోతట్టు పంట పొలాలు నీటమునిగాయి. ఎకధాటిగా కురుస్తున్న వర్షం వల్ల మరింత నష్టం జరిగే ప్రమాదముంది. కవిటిలో పలు లోతట్టు కాలనీల్లో వరద నీరు నిలిచి స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.



ప్రశ్నలు సంధిస్తున్న ప్రతిపక్ష కౌన్సిలర్లు (అంతరచిత్రంలో) పుర అధ్యక్షురాలు రాజలక్ష్మి

నిధులు మంజూరైనా అభివృద్ధి ఏదీ?

★ పనుల్లో నిర్లక్ష్యంపై నిలదీసిన కౌన్సిలర్లు
★ పురపాలక సంఘ సాధారణ సమావేశం

గాంధీపార్కు (ఇచ్ఛాపురం) న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం పట్టణానికి కొత్త వెలుగులు తీసుకురావాలని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని రూ.30లక్షల నిధులను రెండేళ్ల క్రితం కేటాయించినా, ఇప్పటికీ టెండరు పూర్తి చేయక పోవడమేమిటని ఇచ్ఛాపురం పురపాలకసంఘ కౌన్సిలర్లు అధికారులను ప్రశ్నించారు. సోమవారం పురపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం పుర అధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అజెండా అంశాలకు ముందు పలు సమస్యలపై కౌన్సిలర్లు చర్చ లేవదీశారు. పట్టణ మధ్యగా చక్కటి రూపంతో ఉన్న విద్యుత్తు దీపాలను అమర్చేందుకు నిధులు ఇచ్చినా పనులు ఎందుకు చేపట్టలేదని వార్డు కౌన్సిలర్లు శ్రీనివాస సాహు, నాగరాజుపాత్రో ప్రశ్నించారు. సదరు దస్త్రాల పరిశీలనలో ఏఈ ఆలస్యం చేశారు. దీంతో సభ్యులు, పుర అధ్యక్షురాలు అసహనం వ్యక్తం చేశారు.

★ ఇచ్ఛాపురం కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యులైన పిలక పోలారావు మృతిచెంది రెండేళ్లు కావొస్తున్నా, ఇప్పటికీ ఆ స్థానాన్ని ఎందుకు భర్తీ చేయలేదని సభ్యులు ప్రశ్నించారు. ఆ సమస్యపై ఉన్నతాధికారుల అనుమతి కోసం లేఖ రాశామని అధ్యక్షురాలు అన్నారు. పైనుంచి ఎలాంటి ఉత్తర్వులు రాలేదని ఆమె అన్నారు. దీనికి నాగరాజుపాత్రో అభ్యంతరం చెప్పారు. కమిషనరు స్థాయిలో తీసుకోవాల్సిన చర్యలను జాప్యం చేస్తూ, ఏదేదో కారణాలు చెప్పడం సరికాదన్నారు.

★ ఇచ్ఛాపురం పురపాలకసంఘంలో పురుషోత్తపురం వరకు మంచినీటి పథకం గొట్టాల అమరిక పనులను 2012-13 నుంచి మూడు విడతలుగా మూడేళ్లు దాదాపు రూ.కోటితో గుత్తేదారు ఒప్పందం చేసుకున్నారు. కానీ పనులు సక్రమంగా చేయకపోగా, బిల్లులు మాత్రం 85శాతం పొందారు. ఇది దారుణమైన చర్య. దీనిపై సంస్థను బ్లాక్ లిస్టులో పెట్టడం కాదు.. చట్టపరంగా చర్యలు తీసుకోవాలి. అందుకు నోటీసులను జారీ చేయాలని సభ్యులు పేర్కొన్నారు. అనంతరం అజెండాలోని పది అంశాలలో నాలుగు వాయిదా పడగా, మరో ఆరు స్వల్ప మార్పులు, చేర్పులతో ఆమోదముద్ర పొందాయి. ఈ సమావేశంలో కమిషనరు పూడి రవిబాబు, ఇతర అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.

బెల్లుపడలో ఇరువర్గాల మధ్య ఘర్షణ

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం పట్టణ పరిధి బెల్లుపడలో సోమవారం సాయంత్రం రెండు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుందని ఈ మేరకు ఇరు వర్గాలపై కేసులు నమోదు చేసినట్లు పట్టణ హెచ్‌సీ బి.రామారావు తెలిపారు. అనపానవీధికి చెందిన అనపాన కృష్ణ, పుర అధ్యక్షురాలి భర్త పిలక దేవరాజు (సంతు)లకు మధ్య పాత వివాదాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో కృష్ణ మరో ఆరుగురితో కలసి వెళుతుండగా. . సంతు, మరో వ్యక్తితో ఏదో అడిగించారని మాటా మాటా పెరిగింది. సంతు తనపై దాడి చేసి కొట్టారని కృష్ణ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అలానే ఈ వివాదాన్ని ఆపేందుకు వెళ్లిన సంతు తల్లి పిలక జగదాంబను కృష్ణ, అతని మిత్రులు కలసి తోసేశారని ఈ మేరకు జగదాంబ ఫిర్యాదుపై కృష్ణతో పాటు ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ రామారావు తెలిపారు.

గ్యాస్ సమాచారం

న్యూస్‌టుడే, సోంపేట: సోంపేట శ్రీసాయి గ్యాస్ ఏజెన్సీ ద్వారా కవిటి, కంచిలి, సోంపేట, మందస మండలాల పరిధిలో గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తారు. ఆరు వాహనాల ద్వారా నిర్ణీత సమయానికి అన్ని ప్రాంతాలకు ఏకకాలంలో గ్యాస్ సిలిండర్లు సరఫరా చేస్తున్నట్లు డీలర్ కొంచాడ శంకరరావు తెలిపారు. ఆగస్టు 27న, 28న నమోదు చేసుకున్న పట్టణ వినియోగదారులకు 29న గ్యాస్ సరఫరా చేస్తామన్నారు.

తెదేపా విజయోత్సవ సంబరాలు



రామయ్యపుట్టుగలో కేకు కోస్తున్న నేతలు

సోంపేట, న్యూస్‌టుడే: నంద్యాలలో తెదేపా అభ్యర్థి భారీ మెజారిటీతో గెలుపొందడం 2019 అసెంబ్లీ విజయాలకు శ్రీకారం చుట్టినట్లయిందని పలువురు తెదేపా నాయకులు పేర్కొన్నారు. నంద్యాలలో తెదేపా విజయం నేపథ్యంలో సోంపేటలో ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సభ్యుడు చంద్రమోహన్‌ల ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు పరస్పరం స్వీట్లు పంచుకొని సంతోషం వెలిబుచ్చారు. ఆయా కార్యక్రమాల్లో సోంపేట సర్పంచి చిత్రాడ నాగరత్నం శేఖర్, ఎంపీటీసీ సభ్యుడు భిన్నల జగన్నాథం, సర్పంచి గోకిటి మోహనరావు, తెదేపా నాయకులు రెల్ల శ్రీనివాసరావు, జుత్తు పురుషోత్తం తదితరులున్నారు.

కంచిలిలో..: నంద్యాలలో తెదేపా విజయాన్ని పురస్కరించుకుని కంచిలిలో భారీగా వేడుకలు నిర్వహించారు. కంచిలి మండల కేంద్రంలో బాణాసంచా కాల్చి ఆనందాన్ని పంచుకున్నారు. ఎ.ఎం.సి. ఛైర్మన్ బంగారు కురయ్య, తెదేపా నాయకులు జగదీష్ పట్నాయక్, తమరాల శోభన్, బి.కామేష్‌రెడ్డి, పైల దేవదాసురెడ్డి, సనపల కామేష్, కేశవయ్య, సూర్యనారాయణరెడ్డి, పైల పురుషోత్తంరెడ్డి తదితరులున్నారు.

రామయ్యపుట్టుగ (కవిటి) న్యూస్‌టుడే : నంద్యాలలో తెదేపా విజయం సాధించిన నేపథ్యంలో సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే డా. బెందాళం అశోక్ నివాసంలో సంబరాలు నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు బి.రమేష్, ముఖ్యనేతలు పొందల క్రిష్ణారావు, సదానంద రౌళో, బల్లెడ కృష్ణారావు, మణిచంద్ర ప్రకాష్, పి. శేఖర్, బార్ల చినబాబు, ఎన్. పురుషోత్తం, హెచ్. భీమారావు, వి. రంగారావు, దిలీప్ రౌళో ఎ. రాజులతో పాటు పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



కంచిలి మండల కేంద్రంలో బాణసంచా కాల్చుతున్న తెదేపా కార్యకర్తలు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: నంద్యాల ఉప ఎన్నికల్లో భారీ మెజారిటీతో తెలుగుదేశం పార్టీ విజయం సాధించడంపై ఇచ్ఛాపురం మండల, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. మండల కార్యాలయం వద్ద ఎంపీపీ దక్కత డిల్లీరావు, జడ్పీటీసీ సభ్యుడు అంబటి లింగరాజురెడ్డి, ఏఎంసీ అధ్యక్షుడు సాడి సహదేవురెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దక్కత శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. కేకు కోసి పంచారు.

★ తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కాళ్ల ధర్మారావు, ప్రధాన కార్యదర్శి నందిక జాని ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చాట్ల తులసీదాసు, పట్టణ తెలుగు మహిళాధ్యక్షురాలు ఆశి లీలారాణి, ప్రభుత్వ సామాజిక ఆసుపత్రి కమిటీ అధ్యక్షులు గుజ్జు జగన్నాథరెడ్డి, సూపర్‌మార్కెట్ అధ్యక్షుడు కొండా శంకరరెడ్డి, తెలుగు యువత అధ్యక్ష, కార్యదర్శులు లోహిదాసు, జిలాని, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇచ్ఛాపురం ఏఎంసీ ఉపాధ్యక్షుడు సీపాన వెంకటరమణ, తెదేపా పట్టణ మాజీ అధ్యక్షుడు గిలాయి అప్పారావు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు.



ఇచ్ఛాపురం: మిఠాయిలు తినిపించుకుంటున్న తెదేపా నాయకులు

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : నంద్యాల ఉప ఎన్నికల్లో తెదేపా విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు మండలంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యుడు బి.రమేష్ మాట్లాడుతూ నంద్యాల విజయం చంద్రబాబు పాలనకు నిదర్శనం అన్నారు. రాష్ట్ర ప్రగతికి ఆయన చేస్తున్న కృషికి ప్రజలు ఇచ్చిన తీర్పు అన్నారు. మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు బి. విజయ్, బాసుదేవ్‌ప్రధాన్, వాసు, ఈశ్వరచంద్రరౌళో, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

ఎస్పీ ఫిర్యాదుల విభాగానికి 14 వినతులు



అర్జీలను స్వీకరిస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ

అరసవల్లి, న్యూస్‌టుడే: జిల్లా ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ఫిర్యాదుల విభాగానికి 14 అర్జీలు వచ్చాయి. ఎస్పీ త్రివిక్రమవర్మ వీటిని స్వీకరించారు. సివిల్ తగాదాలకు సంబంధించి ఆరు, కుటుంబ తగాదాలకు సంబంధించి రెండు, ఇతర కేసులకు సంబంధించి ఆరు వినతులు వచ్చాయి. అదనపు ఎస్పీ షేక్ షిరీన్ బేగం ఆధ్వర్యంలో నిర్వహించిన కుటుంబ సలహా కేంద్రంలో అయిదు ఫిర్యాదులు రాగా.. ఒకటి రాజీ అయింది. మిగిలిన నాలుగు పెండింగులో ఉన్నాయి.

వినతులను సత్వరమే పరిష్కరించాలి

జిల్లా అధికారులకు జేసీ ఆదేశం

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఫిర్యాదుల విభాగానికి, డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి వస్తున్న వినతులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను సంయుక్త కలెక్టర్ కె.వి.ఎన్. చక్రధరబాబు ఆదేశించారు. వినతులు ఎక్కువగా అపరిష్కృతంగా ఉంచడం సరికాదన్నారు. సోమవారం 'ఈనాడు'లో 'విన్నపాలు బుట్టదాఖలు' శీర్షికన ప్రచురితమైన కథనానికి జేసీ చక్రధరబాబు, జేసీ-2 పి.రజనీకాంతరావులు స్పందించారు. కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కలెక్టర్ కార్యక్రమానికి 17 ఫోన్‌కాల్స్ వచ్చాయి. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు పరిష్కారంపై దృష్టి సారించాలని ఆదేశించారు. మీ-కోసం వెబ్‌సైట్‌ను పరిశీలించి పరిష్కారమైన వినతులు ఉంటే వాటిని పెండింగులో నుంచి తొలగించాలన్నారు. సీఎంకు ఇచ్చే వినతులు కూడా పరిష్కరించడం లేదని జేసీ అసంతృప్తి వ్యక్తం చేశారు. వెబ్‌సైట్‌పై అవగాహన కల్పించేందుకు జిల్లా అధికారులకు సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లో ప్రతేక శిక్షణ నిర్వహించారు. వినతులను నిర్దేశించిన సమయంలో పరిష్కరించి తీరాలన్నారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ జి.సి.కిశోర్‌కుమార్, జిల్లా పరిషత్ సీఈవో బి.నగేష్, డీఈవో ఆబోతుల ప్రభాకరరావు, పశుసంవర్ధక శాఖ జేడీ ఎం.వెంకటేశ్వర్లు, సీపీవో ఎం.శివరాంనాయకర్, తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు కథనానికి స్పందన



అధికారులతో మాట్లాడుతున్న జేసీ కె.వి.ఎన్.చక్రధరబాబు

చెరువుల ఆక్రమణ నిజమే

'ఈనాడు' కథనానికి స్పందించిన యంత్రాంగం



ఆక్రమణలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్న అధికారులు

అజ్జరాం(ఎచ్చెర్ల), న్యూస్‌టుడే : భూగర్భ జలాల పెంపునకు ప్రధాన వనరులైన ప్రభుత్వ చెరువులు, బందలను పూర్తిగా ఆక్రమించుకొని తోటలు పెంచుతున్న ఆక్రమణదారులపై సోమవారం 'ఈనాడు'లో ప్రచురితమైన 'జల'వనరుల్లో జలగలు అనే కథనానికి రెవెన్యూ యంత్రాంగం కదిలింది. అజ్జరాం గ్రామంలో ప్రభుత్వ చెరువులు, బందలను స్థానిక తహశీల్దార్ రామ్మోహన్‌రావు, ఆర్ఐ వైకుంఠరావు సర్వేయర్‌తోపాటు రెవెన్యూ సిబ్బంది సోమవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వర్షం కారణంగా కొన్నింటిని మాత్రమే గుర్తించగా వీటిలో ఆక్రమణలు వాస్తవమని తేల్చారు. మిగిలిన వాటిని రెండు రోజుల్లో పరిశీలిస్తామని అధికారులు తెలియజేస్తున్నారు. ఎచ్చెర్ల మండలం అజ్జరాం గ్రామంలో రెండు ప్రభుత్వ చెరువులు, తొమ్మిది ప్రభుత్వ బందల్లో ఉన్న 12.50 ఎకరాల్లో రూ. కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని చెరువులను గుర్తించలేనంతగా తోటలు పెంచుతున్నారు. దీనిపై తహశీల్దార్ మాట్లాడుతూ చెరువులు, బందలు ఆక్రమణ వాస్తవమని వీటిని సర్వే చేసి హద్దులు గుర్తించి పూర్తిగా తొలగించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. క్షేత్రాస్థాయిలో ఉంటూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించినందుకు, ఆక్రమణలను నిరోధించే చర్యలు తీసుకోనందున వీఆర్వో అసిరినాయుడుపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు నివేదిక అందిస్తామని చెప్పారు.

రామారావు నాయుడుకు తెలుగు భాష సేవాపురస్కారం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరానికి చెందిన విశాఖ- ఏ కాలనీలో కథానిలయం అధ్యక్షుడు, శ్రీకాకుళ సాహితీ వ్యవస్థాపక కార్యదర్శి డా. బి.వి.ఎ. రామారావునాయుడుకు రాష్ట్ర ప్రభుత్వం తెలుగు భాషా సేవాపురస్కారం ప్రకటించింది. రామారావు నాయుడు 1974 నుంచి పలు సాంస్కృతిక సంస్థల ప్రతినిధిగా తెలుగు భాషకు సేవలు అందిస్తున్నారు. ఆమదాలవలస విశ్వసాహితీ సంస్థ, రాజాం చేతన సంస్థల ద్వారా సాహితీ కార్యక్రమాలు చేపట్టేవారు. 1983 నుంచి 1987 వరకు ప్రగతి సాంస్కృతిక సంస్థ ద్వారా సేవలు అందించారు. 1987లో శ్రీకాకుళ సాహితీ వ్యవస్థాపక కార్యదర్శిగా సాహితీ కార్యక్రమాలు, పుస్తకావిష్కరణలు చేశారు. 1997 నుంచి కథానిలయం కార్యదర్శిగా, ప్రస్తుతం అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. తెలుగుభాషలో జానపద వైద్యంలో డాక్టరేట్ చేశారు. తెలుగు భాషపై 20 వరకు వ్యాసాలు రాశారు. ఈ సందర్భంగా రామారావు నాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో 13 మందికి ఈ పురస్కారాలు ఇస్తున్నారని, జిల్లా తరఫున తనకు పురస్కారం ప్రకటించారని తెలిపారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మంగళవారం సాయంత్రం పురస్కారం అందుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

స్కూల్ అసిస్టెంట్లకు పదోన్నతులు



నియామక పత్రాన్ని అందిస్తున్న డీఈవో ఆబోతుల ప్రభాకరరావు

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్, తత్సమాన కేటగిరికి చెందిన 15 మంది ఉపాధ్యాయులకు సోమవారం ప్రధానోపాధ్యాయ పదోన్నతులు కల్పించినట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆబోతుల ప్రభాకరరావు తెలిపారు. 19 ప్రధానోపాధ్యాయుల ఖాళీలు ఉండగా వీరిలో నలుగురు పదోన్నతి నుంచి వైదొలుగుతున్నట్లు డీఈవోకు తెలిపారు. దీంతో 15 మందికి పదోన్నతులు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

వెబ్‌సైట్‌లో సీనియారిటీ జాబితా

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ, జిల్లా పరిషత్ యాజమాన్యంలో పనిచేస్తున్న అర్హత ఉన్న భాషాపండితులు, ఎస్‌జీటీలకు స్కూల్ అసిస్టెంట్ల పదోన్నతులకు సంబంధించిన సీనియారిటీ జాబితా సిద్ధంగా ఉందని డీఈవో ఎ.ప్రభాకరరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. డీఈఓ వెబ్‌సైట్‌లో సబ్జెక్టుల వారీగా సీనియారిటీ జాబితాను అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ జాబితాను పరిశీలించి అభ్యంతరాలు ఉంటే మంగళవారం సాయంత్రం 5 గంటల్లోగా డీఈఓ కార్యాలయంలో అందజేయాలని ఆయన సూచించారు.

ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలి



మాట్లాడుతున్న జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి

అంపోలు (గార), న్యూస్‌టుడే: ఖైదీలు సత్ప్రవర్తనతో మెలగాలని ఖైదీలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.శ్యామలాదేవి సూచించారు. గార మండలంలోని అంపోలు పంచాయతీ పరిధిలో ఉన్న జిల్లా జైలును ఆమె సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఖైదీలతో ఆమె మాట్లాడారు. అనంతరం ఖైదీలకు అమలవుతున్న వసతి, భోజనం, వైద్య పరీక్షలకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో నేరాల సంఖ్య తగ్గిందని ఆమె గుర్తించారు. ఈ సందర్భంగా ఖైదీలతో ఆమె మాట్లాడుతూ ఖైదీలకు ఉచిత న్యాయ సహాయం అందిస్తామని.. శిక్ష పడిన ఖైదీల పరివర్తన మేరకు లోక్ అదాలత్ ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చని అన్నారు. కార్యక్రమంలో జిల్లా జైలు అధికారులు పాల్గొన్నారు.

పొలాల్లో వాలి.. తీర్చుకున్నాయి ఆకలి



పుడమతల్లి నుంచి ఆహార ఉత్పత్తి కోసం రైతులు దుక్కి దున్నగా, భూమిలో పల పొరల్లోంచి వచ్చే కీటకాల కోసం కొంగలు ఇలా బారులుతీరి.. చూపరులకు ఆహ్లాదాన్ని కల్గించాయి. ఇచ్ఛాపురం మండలం కొళిగాం గ్రామ సరిహద్దులో కూరగాయల సాగుకోసం రైతులు దుక్కిదున్నగా.. ఈ దేశీయ కొంగలు బృందాలుగా తమ ఆహారం కోసం అన్వేషించాయి. **– ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే**

సిక్కోలంతా నీరే!!



వీరఘట్టం: పొంగి ప్రవహిస్తున్న కుంబిడి గెడ్డ

ఈనాడు – శ్రీకాకుళం

నాగావళికి మళ్లీ వరద పోటెత్తింది. తోటపల్లి బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసినా.. సాయంత్రానికి తగ్గు ముఖం పట్టింది. ఒడిశాలో భారీగా వర్షాలు కురుస్తుండటంతో అధికార యంత్రాంగం ముందు జాగ్రత్తగా వ్యవహరిస్తోంది. మరోవైపు మడ్డువలస జలాశయం పూర్తి స్థాయి మట్టానికి చేరువైంది. ఈ ఏడాది ఈ స్థాయిలో జలాశయంలోకి నీరు రావడం ఇదే తొలిసారి. అనవసరంగా నీటిని కిందికి విడుదల చేయకుండా అత్యంత జాగరూకతతో వ్యవహరించాల్సిందిగా కలెక్టర్ ధనంజయరెడ్డి ఇంజినీరింగు అధికారులను అప్రమత్తం చేశారు. ఏ పరిస్థితుల్లోనూ సీజన్ ముగిసే వరకు పూర్తిస్థాయి మట్టాన్ని నిర్వహిస్తూ రెండో పంటకు నీరిచ్చేందుకు వీలుగా చర్యలు ఉండాలని నిర్దిష్ట సూచనలు చేశారు. భారీ వర్షాలతో జిల్లాలో పలు చోట్ల గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. పల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులపైకి కూడా నీరు చేరి రాకపోకలకు ఆటంకం కలిగింది.

మడ్డువలసకు ఆకస్మికంగా నీరు చేరడం ఆయకట్టు రైతాంగానికి కొండంత ఊరట లభించినట్లే. సీజన్ మొదలయ్యాక ఇప్పటి వరకు గేట్లు ఎత్తేస్థాయిలో జలాశయంలోకి నీరు చేరలేదు. ఈ ప్రాజెక్టుకు ఎగువ భాగంలో ఉన్న ఒక్కో ప్రాజెక్టు నిండితే గానీ ఈ జలాశయంలోకి నీరు చేరడం వీలు కాదు. గేట్లు ఎత్తడం అంటేనే సీజన్‌లో ఒకటి, రెండు సార్లు మాత్రమే సంభవించే విషయం. ఆదివారం వరకు కూడా జలాశయ మట్టం కేవలం 62మీటరుల మాత్రమే. కాలువల ద్వారా చివరి ఆయకట్టుకూ నీరందని పరిస్థితి. వర్షాల ప్రభావం ఆ ఇబ్బందిని అధిగమించి రైతాంగం గట్టెక్కగలిగింది. సోమవారం ఉదయం ఒక్కసారిగా ప్రవాహం 20 క్యూసెక్కులకు పెరిగింది. జలాశయం మట్టం 63.96 మీటర్లకు చేరుకుంది. గంటకు నాలుగు సెం.మీ. వంతున మట్టం పెరుగుతోంది. సాయంత్రానికి వరదనీటి ప్రవాహం పది వేల క్యూసెక్కులకు పడిపోయింది. 'తోటపల్లి బ్యారేజీలా నిండే పరిస్థితి మడ్డువలసకు లేదు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ప్రాజెక్టు ద్వారా రెండో పంటకు నీరివ్వాలి. గేట్లు ఎత్తే ముందు ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకోండి. ఎగువ భాగంలో అన్ని ప్రాజెక్టుల నుంచి ఎప్పటికప్పుడు కచ్చిత సమాచారాన్ని తీసుకుంటూ సమన్వయం చేసుకోండి. వృథాగా విడిచిపెట్టేసి.. నాలుక్కరచుకునే పరిస్థితి తెచ్చుకోకండి. జలాశయం భద్రత.. నీటి నిల్వలను సమన్వయం చేసుకుంటూ నిర్ణయం తీసుకోండి' అని కలెక్టర్ ధనంజయరెడ్డి ఇంజినీరింగు అధికారులకు సూచించారు.

మడ్డువలసపైనే నాగావళి ఉద్ధృతి

నాగావళి ఉద్ధృతి కూడా మడ్డువలస ప్రవాహంపైనే ఆధారపడి ఉంది. సువర్ణముఖి, గోముఖి, వేగావతి, జంఝావతి.. నాగావళికి ఉప నదులు. వీటిపై ఆయా ప్రాంతాల్లో గోముఖి రిజర్వాయరు, వెంగళరాయ సాగర ప్రాజెక్టు, సీతానగరం ఆనకట్ట, పెద్దఅంకల, పాచిపెంట ఆనకట్ట, పారాది ఆనకట్టలు ఉన్నాయి. సువర్ణముఖి, వేగావతి నదులు కలిసిన చోట మడ్డువలస జలాశయం నిర్మాణం అయింది. ఈ జలాశయం ఎగువ భాగంలోనే సువర్ణముఖి, వేగవతిలు ఒకేనదిగా సంగమిస్థాయి. మడ్డువలస జలాశయం గేట్లు ఎత్తితే.. దిగువన నాగావళి నదిలో కలుస్తుంది. తోటపల్లి ప్రాజక్టు దిగువ భాగాన మడ్డువలసలోని నీరు కలుస్తుంది. నాగావళిపై చివరి ఉన్నది నారాయణపురం ఆనకట్ట. వేగావతిపై పాచిపెంట ఆనకట్టకు పైభాగంలోనే పెద్దగడ్డ ప్రాజెక్టు ఉంది. దానికి ఎగువ భాగాన విశాఖ జిల్లా అరకు నుంచి వచ్చే గెడ్డలు కలుస్తాయి. ఈ క్రమంలోనే సాలూరుతో సహా అన్ని గెడ్డలు, ప్రాజెక్టుల నుంచి కచ్చితమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించుకుంటూ మడ్డువలసలో నీటి నిల్వ నిర్వహించాలని కలెక్టర్ ధనంజయరెడ్డి ఇంజినీరింగు అధికారులకు ఉద్బోధ చేశారు.

పొంగుతున్న వాగులు, గెడ్డలు

జిల్లాలో పలు వాగులు, గెడ్డలు పొంగి ప్రవహిస్తున్నాయి. జంపరకోట, ఓని, బాసూరు, రావాడ గెడ్డలు పొంగి ప్రవహిస్తుండటంతో పాలకొండ మండలంలోని వివిధ గ్రామాల్లో సుమారు 2,500 ఎకరాలు ముంపుబారిన పడ్డాయి. పాలకొండ - వీరఘట్టం రహదారిపై నీరు చేరడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పాతపట్నం మండలం గుమ్మిడి గెడ్డ పొంగి హెచ్.గోపాలపురం, కె.గోపాలపురం తదితర ప్రాంతాల్లో 500 ఎకరాల వరకు నీటముంచింది. పర్లాఖెముండి(ఒడిశా) - ఎల్.ఎస్.కవిటి గ్రామాల మధ్య రహదారి తెగిపోయింది. బూర్జ మండలం తోటపల్లి ఎడమకాలువకు మర్రిపాడు వద్ద గండి పడటంతో వందెకరాలకు పైగా నీట మునిగింది.

ఏఈగా నాగభూషణ్

సారవకోట, న్యూస్‌టుడే: సారవకోట మండలానికి ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా ఎ.నాగభూషణ్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. విజయనగరం జిల్లా నుంచి సారవకోట మండలానికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు పోలాకి ఏఈ గోపాలకృష్ణ సారవకోట మండల ఇన్‌ఛార్జి ఏఈగా కొనసాగిన విషయం తెలిసిందే.

ముందుకా...వెనక్కా?



డ్రైవింగ్ ట్రాక్ నిర్మాణానికి పరిశీలించిన స్థలం

(మొదటిపేజీ తరువాయి) ప్రమాదాలు తగ్గించే అంశంపై ప్రభుత్వం దృష్టిసారించింది. ఇప్పటికే ఎన్నో ముఖ్య నిర్ణయాలు తీసుకొని అమలు చేస్తున్నారు. ఇందులో కొన్ని సత్ఫలితాలిస్తున్నాయి. ఇకపై భారీ వాహన చోదకులు లైసెన్స్ నవీకరణకు వచ్చినప్పుడు తప్పనిసరిగా పునఃశ్చరణ తరగతులు నిర్వహించాలనే అంశంపై తెరపైకి వచ్చింది. ఈ నిర్ణయం అమలులోకి వస్తే డ్రైవింగ్ ట్రాకే లేని జిల్లాలో ఎలా చేస్తారు? ఎప్పుడు చేస్తారు? అనే సందేహాలు వస్తున్నాయి.

జిల్లాలో దాదాపు 190 కి.మీ. పైగా జాతీయ రహదారి ఉంది. నిత్యం ఏదొక చోట ప్రమాదాలు జరుగుతున్నాయి. వీటిని నివారించాలన్నదే ప్రభుత్వ ముఖ్య లక్ష్యం. ఇటీవల అమరావతిలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశంలో రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గించాలంటే డ్రైవర్లకు ముఖ్యంగా రవాణ వాహనాలను నడిపే డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, మెలకువలు నేర్పించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అయితే జిల్లాలో ఉప రవాణ కమిషనర్ కార్యాలయానికి డ్రైవింగ్ ట్రాక్ లేదు. కేవలం కార్యాలయం ముందు ఉన్న చిన్న స్థలంలోనే లైట్ మోటారు వెహికల్స్‌కు సంబంధించి డ్రైవింగ్ చేయించి లైసెన్స్‌లు జారీ చేస్తున్నారు.

ఇక్కడ రోడ్డుపైనే...

లారీలు, బస్సులు, ఇతర భారీ వాహనాలను నడిపే వారికి సంబంధించి డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడానికి తగిన ట్రాక్ లేకపోవడంతో డీటీసీ కార్యాలయానికి పక్కనే ఉన్న తండ్యాంవలస గ్రామానికి వెళ్లే రోడ్డుపైనే డ్రైవింగ్ పరీక్ష నిర్వహిస్తున్నారు. లైసెన్స్‌లు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు సంబంధిత వాహనం నడిపే వ్యక్తి డ్రైవింగ్ సామర్థ్యం పూర్తిగా తెలుసుకోవడానికి వీలులేకుండా పోతోంది. ఫలితంగా మొక్కుబడి పరీక్ష నిర్వహించి లైసెన్స్ జారీ చేస్తున్నారనే ఆపవాదు వస్తోంది.

ఆ తరగతులు నిర్వహించేది ఎక్కడ?

రవాణా వాహనాలకు సంబంధించిన డ్రైవర్లకు, నవీకరణకు వచ్చే వారికి పునశ్చరణ తరగతులు నిర్వహించి డ్రైవింగ్‌లో అవగాహన, తర్ఫీదు ఇచ్చి లైసెన్స్ జారీ చేయాలని ప్రభుత్వం భావిస్తున్నా జిల్లాలో ఎక్కడ నిర్వహించాలో అర్థం కాక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలో డ్రైవింగ్ ట్రాక్ నిర్మాణానికి ఎచ్చెర్ల మండలంలో 21వ శతాబ్ది గురుకుల పాఠశాల వద్ద 10 ఎకరాల స్థలం కేటాయించారు. అయితే ట్రిపుల్‌ఐటీ భవనాల నిర్మాణానికి ఈ స్థలం అవసరం కావడంతో ఇటీవల ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నారు. తాజాగా మరో 10 ఎకరాల స్థలాన్ని దుప్పలవలస గురుకుల పాఠశాల వద్ద ఇవ్వవడానికి ప్రభుత్వం నిర్ణయించడంతో ఇటీవల రవాణా శాఖ అధికారులు ఆ స్థలం పరిశీలించి డ్రైవింగ్ ట్రాక్ నిర్మాణానికి అనువుగా ఉందని గుర్తించారు. త్వరలో డీటీసీకి ఆ స్థలం అప్పులగించనున్నారు. తదుపరి డ్రైవింగ్ ట్రాక్ నిర్మాణం పనులు చేపట్టనున్నారు.

విజయనగరమే శరణ్యం

నవీకరణకు వచ్చే సమయంలో రవాణ వాహన డ్రైవర్లకు శిక్షణ ఇవ్వాలని తప్పనిసరిగా భావిస్తే విజయనగరంలోని ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్‌లో పునశ్చరణ తరగతులు నిర్వహించాలని ఇక్కడి రవాణ అధికారులు భావిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాలో త్వరితగతిన డ్రైవింగ్ ట్రాక్ నిర్మిస్తే వారి వ్యయప్రయాసలు తీర్చినట్లే.

చర్యలు చేపట్టాం

జిల్లాలో డ్రైవింగ్ ట్రాక్ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాం. ఎచ్చెర్ల మండలంలో పది ఎకరాల స్థలం కేటాయించారు. ఈ స్థలం స్వాధీనం చేసుకున్న వెంటనే ట్రాక్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. రవాణా వాహనాల డ్రైవర్లకు ప్రభుత్వం పునశ్చర తరగతులు తప్పనిసరి చేస్తే విజయనగరంలోని ఆర్టీసీ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ ఇవ్వడానికి ప్రయత్నిస్తం. ప్రభుత్వం నుంచి తగు మార్గదర్శకాలు రావాలి.

– సిహెచ్. శ్రీదేవి, ఉప రవాణ కమిషనర్

ఆకాశ గంగ

సిక్కోల్లో ఆగంగా!

● ఏకమవుతున్న గెడ్డలు
● మార్గాలపైనే జోరు ప్రవాహం
● ప్రధాన కాలువలకు గండ్లు

అల్పపీడన ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. సిక్కోలుపై కుండపోతగా వాన కురుస్తోంది. ఆ ప్రాంతం...ఈ ప్రాంతం అని లేకుండా... అన్ని చోట్లా దాదాపుగా చెరువులు నిండిపోయాయి. పొంగి ప్రవహిస్తున్నాయి. సోమవారం ఉదయం నుంచే మన్యంలో గెడ్డలు ఉప్పొంగుతున్నాయి. వర్షాలకు నాని పలు చోట్ల గృహాలు కూడా పడిపోయాయి. ఆయా చిత్రాలు ఇక్కడ చూడొచ్చు.

– న్యూస్‌టుడే, బృందం

జిల్లాలో సగటు వర్షపాతం 34.7 మి.మీ.లు

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అల్పపీడన ప్రభావంతో జిల్లాలో భారీగా వర్షాలు కురిశాయి. ఆదివారం రాత్రి నుంచి సోమవారం సాయంత్రం వరకు వర్షం కురుస్తూనే ఉంది. జిల్లా సగటు వర్షపాతం 34.7 మిల్లీమీటర్లుగా నమోదైంది. అత్యధికంగా పలాస, హిరమండలం లలో 115.6 మి.మీ.ల వర్షపాతం నమోదైంది. వంగరలో 86.4, పాతపట్నంలో 78.2, టెక్కలిలో 76.6, ఇచ్ఛాపురంలో 70.8, మందసలో 60.2, పాలకొండలో 59.2, సోంపేట 57.2, జలుమూరులో 54.6, కొత్తూరులో 50.4 వర్షపాతం నమోదైంది. మిగిలిన మండలాల్లో 10 మి.మీ.ల నుంచి 30 మి.మీ.ల వరకు వర్షపాతం నమోదైంది.



దశుమంతుపురం వద్ద ఉద్ధృతంగా ప్రవహిస్తున్న ఒట్టిగెడ్డ




మాతువలో వరి పొలాలను ముంచెత్తిన వరదనీరు



గుమ్మగెడ్డ పరీవాహక ప్రాంతంలో పంట పొలాలకు పడిన గండి



మఱ్రిపాడు సమీపంలో తోటపల్లి ఎడమకాలువకు గండి



పోటెత్తిన సండెమ్మగెడ్డ



నారాయణపురం ఆనకట్ట వద్ద నదిలో వరద ఉద్ధృతి



కోసుకుపోయిన సుర్తిని గ్రామ రహదారిపై ప్రయాణికుల పాట్లు



జలమయమైన రహదారి



తీమరలో నీట మునిగిన వరి పొలాలు



టి.శాసనం వద్ద మహేంద్రతనయ పరవళ్లు




ఉద్ధృతంగా ప్రవహిస్తున్న నారాయణపురం కుడి ప్రధాన కాలువ



ఉలాసపేటలో గోడ కూలటంతో నుజ్జయిన కారు




సంగాం వద్ద నాగావళి వరద నీటితో ముంపునకు గురైన పంట పొలాలు



గల్లీ గెడ్డలో వరద నీటి ప్రవాహం



సాగరంలా మారిన జీల పంట పొలాలు



కుంబిడి ఇచ్ఛాపురంలో ఇసుక మేటలు వేసిన పొలాలు



గొట్టా బ్యారేజీ వద్ద 22 గేట్లు ఎత్తడంతో దిగువకు వెళ్తున్న నీరు



గోరువీధిలో కూలిన ఇంటి గోడ



శేఖరాపురం గ్రామ రహదారి ఇలా..



మెట్టుగూడ జలపాతం వద్ద ప్రవాహం



కె.ఆర్.పురం వద్ద నాగావళి నది గట్టును పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మదనగోపాలసాగరం వద్ద తలుపులు దించేయడంతో దిగువ ప్రాంతాలకు పారుతున్న వరదనీరు

Junior Inter
STUDY PLAN
Physics

Every student who wants to study Physics seriously, must collect and revise frequently all the basic formulae with detailed description along with related units from all the chapters (Follow the prescribed text book for this task.) Don't forget that text book reading is mandatory. Keenly go through every paragraph of each chapter/ subtopic.

ప్రతిభ

To get a glamourous score...

How to avoid Physics-O-Phobia?

Physics cannot exist without the continuous and compulsory support of Mathematics. Mathematics is the back bone of Physics. A student who wants to get a glamourous score (especially in competitive exams like IIT-JEE, NEET, AIIMS, JIPMER, EAMCET etc.,) in Physics, must have thorough working knowledge of school level Mathematics. The algebra, the trigonometry, the geometry and elementary ideas from calculus are much needed. Have good grip over the mathematical formulae from the above said topics to avoid, physics-O-Phobia. Finally remember "Mathematics is the Language of Physics."

- Go through solved examples, Summary and points to ponder (given at the end of each chapter.)
- For answering objective questions in Physics successfully and rapidly in various competitive exams, every student must have sound knowledge in following areas: Angles, directions, conversion of units, ratios (percentage of changes) and hand rules (Right hand rule & left hand rule). Derivatives & integrals.
- Work seriously on various graphs related to the chapters (Chapters 3, 5, 8, 10, 12, 13 & 14 from Text book).
- Concentrate on Universal Formulae like,
  i) $F_{net} = ma$ ii) $C_p - C_v = R$ iii) $\Delta U = n.C_V.\Delta T$
  iv) $PV = nTR$ v) $\frac{C_p}{C_v} = r$ vi) $\Delta Q = \Delta U + \Delta W$
- For fast calculations while answering objective questions it is worth remembering various physical constants in a easy way.

Ex: 1) $G = 6.67 \times 10^{-11}\ Nm^2\ Kg^{-2}$

2) $R = \frac{25}{3}\ J\ mol^{-1}\ k^{-1} = 2\ Cal\ mol^{-1}\ k^{-1}$

3) Wien's Constant, $b = 2.9 \times 10^{-3}$ m.k

4) Stefan's Constant

$\sigma = 5.67 \times 10^{-8}\ Wm^{-2}\ K^{-4}$

★ Every student who wants useful result in competitive exams must concentrate more on the following chapters:

1. Motion in a straight line (Chapter 3)
2. Motion in a plane (Chapter 4)
3. Laws of motion (Chapter 5)
4. Work, Energy and power (Chapter 6)

Core chapters in Physics (chapters 1–4)

5. System of particles and Rotational motion (Chapter 7)
6. Oscillations (Chapter 8)
7. Thermodynamics (Chapter 13)

★ One must have good grip on vectors (Addition, Resolution, Scalar multiplication with a vector, Dot Product & cross product).

First year chapters linked with Second year chapters

- Oscillations (Linked with Waves, Wave optics & Electromagnetic Waves of Second Year).
- Motion in straight line, Motion in a plane, Work Energy & Power are core chapters which are connected to second year topics like motion of charged particle through electric, magnetic fields & their combined fields.
- Thermodynamics, Thermal expansion of Gases & kinetic theory are chemistry overlapped chapters (one shot two birds!!)

Some useful tips for competitive exams:

- Don't neglect the chapter like physical World, units & Measurements, Kinetic Theory.



★ From the chapter "Physical World," questions on fundamental forces of nature, contribution of Indian Scientists (Sir C.V.Raman, S.Chandra Sekhar, J.C.Bose, S.N.Saha, S.N.Bose, H.J.Bhabha) are expected.

Ex. 1. The correct ascending order of fundamental forces of nature is - (To answer this remember GWESi: Gravitational Force, Weak nuclear Force, Electromagnetic Force & Strong Nuclear Force is increasing order).

2. The discovery of C.V.Raman is "in the field of inelastic scattering of light by molecules of a medium (Raman effect)."

★ Concentrate on link between technology & Physics (Table 1.2 in page No. 7 of I Year Text Book July, 2017 edition).

3. Relative strengths of fundamental forces of nature is 10^{-39}, 10^{-13}, 10^{-2}, 10^{0} (ascending order).

4. Conservation laws are applicable for physical quantities which are scalars as well as vectors.

★ Practice the numerical problems involving most important Laws of conservation of mass, moles, energy, linear momentum, angular momentum, electric charge.

★ Plane angle $(\theta) = \frac{\text{arc length}}{\text{radius}}$

★ Solid angle $(\Omega) = \frac{\text{intercepted area by a curved surface}}{(\text{radius})^2}$

Ex: The solid angle subtended by the curved surface of a hemi-sphere at the centre of its circular cross-section is

$\frac{\frac{1}{2} \times 4\Pi r^2}{r^2} = 2\ \Pi$ Steradian.

★ Concentrate on accuracy & precision (Both are NOT related to each other. Be Careful!!)


★ In calculating the errors in series combination of two springs, use the formula

$\frac{1}{K} = \frac{1}{K_1} + \frac{1}{K_2} \Rightarrow \frac{\Delta K}{K^2} = \frac{\Delta K_1}{K_1^2} + \frac{\Delta K_2}{K_2^2}$ (obtained by differentiation).


(This method can be extended to two capacitors in series, two resistors in parallel, two thin lenses in contact which are covered in second year chapters).

★ For all uniform motions i.e., with uniform speed or uniform velocity, use the formula S = tv.

★ For an object which is speeding up,



★ For an object which is slowing down



★ When a body starts from rest and moves with uniform acceleration, it will always speed up in the direction of acceleration and its path will be a straight line.

★ In the formulae such as

$S = Vt + \frac{1}{2}at^2$, 'S' is NOT distance travelled but it is displacement suffered by the body. Misunderstanding of this is a source of many possible mistakes.

★ Falling is easier than rising. This makes many vertically projected up body problems easy.

★ When a body moves along a straight line with uniform acceleration (a), the difference between the displacements during successive seconds will always have a magnitude 'a'.

★ If two objects 'A' & 'B' with an initial separation 'D', moving in mutual perpendicular directions with velocities V_A & V_B respectively then

1) if 'A' moves towards 'B', then the closest distance of their approach is,

$d = \frac{D \times V_B}{\sqrt{V_A^2 + V_B^2}}$

2) if 'B' moves towards 'A', then the closest distance of their approach is,

$d = \frac{D \times V_A}{\sqrt{V_A^2 + V_B^2}}$

★ In non-uniform circular motion, rate of change of speed gives the tangential acceleration $\left(a_t = \frac{dv}{dt}\right)$ and rate of change of velocity gives the total acceleration which is the vector sum of the tangential and normal accelerations.

★ To remember which is a conservative force & which field is a conservative field use the memory links:

1) GEMS are conservative forces (Gravitational Force, Electric Force, Magnetic Force & Spring Force are conservative forces).


2) GEM is conservative field (Gravitational Field, Electric Field & Magnetic Field are Conservative Fields).

3) GEM forces are field forces (forces which require no physical contact)

★ Other forces between collection of atoms or molecules where physical contact is necessary are friction, normal force, tension, compression, buoyancy force & viscous force.

★ Non-conservative forces are friction, air resistance & viscous drag.

★ Tension is a force exerted by a string or rope or wire on a body that is tied to its end. Observe the diagram and notice that tension always pulls a body and never pushes.



★ Condition of equilibrium (both static & dynamic), $\Sigma F = 0$.

★ If an object is on the verge of option (i.e. about to move) maximum force of friction is involved & use $f_{max} = \mu_S.N$, remember normal contact Force 'N' need NOT be equal to weight of object.

★ When a block is on a rough horizontal surface and we apply a horizontal force on it to move pulling and pushing need the same force.

Expected Chapter wise Weightage for I.P.E (2017-18)

Name of the Chapter	VSAQ (2 Marks each)	SAQ (4 Marks each)	LAQ (8 Marks each)
1. Physical World	1	-	-
2. Units and Measurements	1	-	-
3. Motion in a straight line	1 (or)	1	-
4. Motion in a plane	1	1	-
5. Laws of Motion	1	1	-
6. Work Energy & Power	1 (or)	1	1
7. System of particles and Rotational Motion	1	1	-
8. Oscillations	-	-	1
9. Gravitation	1 (or)	1	-
10. Mechanical Properties of Solids	1 (or)	1	-
11. Mechanical properties of Fluids	1 (or)	1	-
12. Thermal properties of Matter	1	1	-
13. Thermodynamics	1 (or)	1	1
14. Kinetic Theory	1	-	-

Note: I.P.E paper contains '3' sections (A, B & C)

- Section-A contains Total '10' Questions (S.No. 1 to 10). All the '10' Questions should be answered. For each correct explanation 2 marks. (10 × 2 = 20 marks)
- Section-B contains Total '8' Questions (S.No. 11 to 18). Any six questions should be answered. For each correct explanation '4' marks. (6 × 4 = 24 marks)
- Section-C contains Total '3' Questions (S.No. 19 to 21). Any two Questions should be answered. For each correct explanation '8' marks. (8 × 2 =16 marks)



Writer:
G.V. Chandra Sekhar
Subject Expert

BANK EXAMS
English

In many competitive examinations especially Bank Examinations these days as you know, English is one of the subjects in which your knowledge is tested. In fact your proficiency in English comes handy and plays a decisive role not only in the written exam but also in the interview and in your job and career later. Therefore it is imperative on your part to have a good working knowledge of English.

ప్రతిభ

English plays a decisive role in..

Generally in these exams questions are set to test a candidate's ***four*** language skills namely *Reading, Writing, Listening and Speaking*. While in the written exam his /her reading and writing skills are put to test, in the interview his/her listening and speaking skills are tested. Acquiring some sound knowledge in these skills needs a prolonged and well planned practice. Again in the *Preliminary* exam, 30 questions in English language are to be answered in 15 - 20 minutes. Candidates need to have *speed* and *accuracy here* and a thorough *practical knowledge* of aspects like grammar and vocabulary immensely helps them. That "How to acquire these four skills and practical knowledge in them" may be a big question before you. In fact this is the problem of most of the candidates who appear for bank and other competitive exams.

★ According to one survey only 10 percent of Indians today can understand what is said and written in English and just two percent of us are really proficient in this language! Among us again there are many great writers than great speakers in English.

★ There are two ways in which you can acquire skills to use English effectively. First of all, pick up the habit of reading English newspapers and magazines daily. This helps you understand grammar, usage and vocabulary, besides improving your levels of general awareness. Listening to people who speak in English and watching English programmes on T V will also help you understand better the nuances in listening and speaking skills. Secondly, learn English grammar and other aspects in an orderly and systematic way. One popular method is first of all to have a thorough knowledge of *Parts of Speech*. This is essential as it makes learning about other things like the use of *Articles, Tenses, Voice and Transformation Sentences easier*.

Parts Of Speech

Parts of Speech are nothing but different kinds of words in English. There are about *one million words* in the language today and all these words, depending on the roles they play in a sentence, can be divided into eight groups. They are *Nouns, Pronouns, Verbs, Adverbs, Adjectives, Prepositions, Conjunctions, and Interjections*. Let us talk about Nouns in a nutshell.

Nouns

What is a Noun? The word Noun is from the Latin word,"Nomen" meaning 'Name'. So a noun is a 'word used for the name of a person, place and a thing'. Here 'Thing' means visible items like gold, silver, and wood, and invisible items like, anger, hunger, love, and wisdom. In the following examples:

1) **Balu** is a great **singer.**
2) **Bengaluru** is a beautiful **city**.

Here Balu, singer, Bengaluru and city are nouns. Since there are many thousands of nouns, experts have divided them into Five groups and they have some striking and distinctive features.

Kinds of Nouns

1) Proper Nouns
2) Common Nouns
3) Collective Nouns
4) Abstract Nouns
5) Material Nouns



Proper Nouns

It is a noun used for the name of a particular person, place, or a thing. In the above examples both Balu and Bengaluru are proper nouns.

Features:

1) They usually begin with a capital letter. For example Modi, Prasad, London, Mumbai.
2) We do not generally use Articles with them (Except in some special cases).

Common Nouns:

It is a noun used in general or commonly. We can use them to anybody without any restrictions. For example in place of Balu, we can say 'Suneetha is a singer or Geethamadhuri is a singer' Therefore they are called Common Nouns.

Features:

1) Most of Them have both singular and plural forms. For example, boy - boys, book - books, teacher - teachers.
2) We as a rule use Articles with them (except in some special cases).

Collective Nouns

It is a noun used for a group of persons and a collection of things. For example in the sentence 'The class is studying grammar', the word "class" stands for a group of students.

Features:

1) Most of them have both singular and plural forms. For example team - teams, army - armies, pack - packs, family - families.
2) We use Articles with them (except in some special cases).

Abstract Nouns

These are nouns used for our ideas, thoughts, feelings and stages in our life. For example Anger, Hunger, Love, and Knowledge, Childhood, Motherhood, English and Physics. are Abstract nouns. As these nouns stand for 'Shapeless' or 'Formless' things, we call them "Abstract Nouns". As the word Motherhood is 'drawn' from the common noun, Mother, and the word Childhood is 'taken' from the common noun Child, they are called "Abstract" Nouns.

Features:

1) Most of them have only one form. (in journalism some use words like 'deaths', 'moneys', 'hungers').
2) We do not usually use Articles with them (except in some special cases when talking about a particular situation like 'The health of the CM is improving').

Send your feedback to
pratibhadesk@eenadu.net

Material Nouns

Nouns used for the names of materials are Material Nouns. Gold, Silver, Iron, Copper, and Sugar. Since these materials have a shape and form, we can call them "Concrete Nouns".

Features:

1) Most of them have only one form.
2) We do not use Articles with them (except in some special cases like in comparisons - 'The Iron of India is superior to the Iron of Japan')

★ **Note:** For some grammarians, Nouns are of just two kinds - Concrete Nouns and Abstract Nouns. They put Proper Nouns, Common Nouns, Collective Nouns, and Material Nouns under the 'Concrete Nouns' category.

In many Competitive exams questions on Nouns often appear. Here are a few examples:

1. Mohan (1)/ always gives me (2)/ some good (3)/ advices (4)/. No error (5).

(Answer 4 as Advice has no plural form)

2. This (1)/ chair (2)/ is made (3)/ of the Iron (4)/ No error (5).

(Answer 4 as no Article is used before a material noun when used in a general sense).

3. My son (1)/ has learnt (2)/ alphabets (3)/ very easily (4)/ No error (5).

(Answer 3 as 'alphabet' is used in singular to mean 'English letters')

Countable Nouns

Nouns which have both singular and plural forms are Countable Nouns. Most of our Common Nouns and Collective Nouns are Countable Nouns.

Uncountable Nouns

Nouns which cannot be counted as 1, 2, 3, are Uncountable Nouns. Most of our Abstract Nouns, and Material Nouns come under this group.

Some Special Points

1) Some nouns are always plural: Trousers, shorts, ashes, tidings, riches, alms, proceeds, spectacles, scales, annals, stairs, customs, and wages. They usually take a plural verb except words like 'wages'- "The wages of sin is death" (The Bible). It also takes a plural verb some times like in the sentence,'Their wages are paid in full'.
2) Some Nouns are always Singular: information, luggage, money, fun, health, luck, staff, poetry, paper, stationery, harm, rubbish, pollution, leisure, conduct.
3) Some Nouns are Plural in form but Singular in meaning: innings, civics, linguistics, news, gallows. and subjects like physics, economics, mathematics.
4) Some Nouns are Singular in form but Plural in meaning: police, infantry, alphabet, cattle, poultry, peasantry, clergy.
5) Some Nouns have only one form but we can use them both as Singular and Plural: head quarters, deer, sheep, means, species, yolk.

A thorough knowledge of nouns helps you a lot in many ways and especially it helps you understand other Parts of Speech easily. And using just nouns, you can write powerful, and excellent sentences. Here are some such sentences:

✪ "I have nothing to offer but blood, toil, tears, and sweat"
- Winston Churchill

✪ "Friends, Romans, countrymen, lend me your ears; I come to bury Caesar, not to praise him"
- Shakespeare

✪ "The only thing we have to fear is fear itself"
- Shakespeare

✪ "Surely goodness and mercy shall follow me all the days of my life"
- The Bible

✪ "When beggars die there are no comets seen; The heavens themselves blaze forth the death of princes"
- Shakespeare



Writer:
M.Somasekhar Prasad
Senior Faculty
RACE Institute

ఉద్యోగాలు

స్టాఫ్ సెలక్షన్ కమిషన్

స్టాఫ్ సెలక్షన్ కమిషన్ సదరన్ రీజియన్ కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

★ ఖాళీలు: 66

★ టెక్నికల్ సూపరింటెండెంట్ - 3. అర్హత: హ్యాండ్లూమ్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ టెక్నాలజీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వర్క్ షాప్ సూపరింటెండెంట్ - 1. అర్హత: మెకానికల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

★ సీనియర్ ఇన్‌స్ట్రక్టర్ (వీవింగ్) - 1. అర్హత: టెక్స్‌టైల్ టెక్నాలజీ/ టెక్స్‌టైల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం అవసరం.

★ వయసు: 30 సంవత్సరాలకు మించకూడదు.

★ మెడికల్ అటెండెంట్ - 34. అర్హత: పదోతరగతి ఉత్తీర్ణులై ఉండాలి. కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ లేడీ మెడికల్ అటెండెంట్ - 15. అర్హత: మెట్రిక్యులేషన్ లేదా తత్సమాన విద్యార్హతతోపాటు కేంద్ర/ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రాథమిక చికిత్సలో సర్టిఫికెట్ పొంది ఉండాలి. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 2.

★ జూనియర్ కన్జర్వేషన్ అసిస్టెంట్ - 9. పదోతరగతితోపాటు సివిల్ ఇంజినీరింగ్‌లో ఐటీఐ అవసరం. వయసు: 18 నుంచి 25 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ ఎవల్యూషన్ అసిస్టెంట్ - 1.

★ దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.

★ ఎంపిక: కంప్యూటర్ ఆధారిత రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ దరఖాస్తు రుసుము: రూ.100. ఎస్సీ/ ఎస్టీ/ మహిళలు, దివ్యాంగులు, ఎక్స్-సర్వీస్‌మెన్లకు ఫీజు నుంచి మినహాయింపు లభిస్తుంది.

★ చివరి తేదీ: ***24 సెప్టెంబరు***

★ వెబ్ సైట్: **www.sscsr.gov.in**

దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధిగ్రస్థులకు పింఛన్

కలెక్టరేట్ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లాలో దీర్ఘకాలికంగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న వారికి నెలకు రూ. 2500 పింఛనును ప్రభుత్వ ఉత్తర్వులు 418 ప్రకారం అందజేయనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ జి.సి.కిశోర్‌కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3, 4, 5 దశలలో ఉండి ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ చేయించుకున్న వారికి పింఛను వర్తిస్తుందన్నారు. పింఛను పొందగోరేవారు శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రి, పాలకొండ, టెక్కలిలలోని ప్రాంతీయ ఆసుపత్రులు, పలాస, సోంపేట కమ్యూనిటీ ఆసుపత్రిల సూపరింటెండెంట్‌కు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు రేషన్ కార్డు, ఆధార్, బ్యాంకు ఖాతా సంఖ్యల వివరాలు జతచేయాలని ఆయన సూచించారు.

ఆదిత్య దర్శనం

● అరసవల్లి సూర్యనారాయణస్వామికి మంగళవారం వేకువజామున 4 గంటలకు మేల్కొలుపు సేవ, అనంతరం సుప్రభాత సేవ, ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యపూజలు ● ఉదయం 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం ● 7.30 గంటల నుంచి 11.30 గంటల వరకు ఆర్జిత సేవలు ● ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సూర్యనమస్కార సేవ ● స్వామి పరివారి దేవతైన ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు ● శ్రీసుబ్రహ్మణ్యస్వామి, నాగమిథునంలకు ప్రత్యేక పూజలు, అర్చనలు ● నవగ్రహ మంటపంలో నవగ్రహాలకు నిత్యార్చనతో పాటు కుజునికి అష్టమూలికా తైలాభిషేకం, క్షీరాభిషేకం ● మధ్యాహ్నం 12 గంటల నుంచి నిత్యాన్నదానం ● ఒంటి గంట నుంచి స్వామికి మహారాజ భోగం ● మధ్యాహ్నం 2 గంటల నుంచి 3.30 గంటల వరకు స్వామికి పవళింపు సేవ ● సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, మహా హారతి ● రాత్రి 8 గంటలకు స్వామికి పవళింపు సేవ.

– న్యూస్‌టుడే, అరసవల్లి

శ్రీకూర్మంలో నేటి పూజలు

● మంగళవారం ఉదయం 6 గంటలకు సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం ● మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, సర్వదర్శనం ● సాయంత్రం 7:30 గంటలకు నిత్య తిరువారాధన, మంగళాశాసనం ● రాత్రి 8 గంటలకు పవళింపు సేవ

–న్యూస్‌టుడే, శ్రీకూర్మం (గార)

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ప్రమాదాల నివారణకు మంగళవారం ఆంజనేయస్వామిని ఎలా పూజించాలి? సింహ ద్వారంపై వక్రతుండ వినాయకుడి ప్రతిమ పెడితే అదృష్టం కలిసొస్తుందా?,08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: పిల్ల నచ్చింది (శ్రీకాంత్, రచన).

మధ్యాహ్నం

12-00: అభి'రుచి': ఘుమఘుమలు 'రాజ్‌మా బటర్ కర్రీ' మీచేతివంట 'వాల్‌నట్ బ్రౌనీ', 'తందూరీ ఆలూ', జస్ట్ ఏ మినిట్ 'బేబీకార్న్ మంచూరియా' తయారుచేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు, 01-00: స్టార్ మహిళ: (మెగా గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (విధి–2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జబర్దస్త్ (రిపీట్), 05-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక దృశ్య కావ్యం), (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: సైసై సయ్యారే: దర్శకేంద్రుడి పాటల సందడి..., 10-30: 'ఫన్' డే (స్పెషల్ కామెడీ ప్రోగ్రాం).

ఈటీవీ ప్లస్

ఉదయం 11:00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12:00 జబర్దస్త్ రిమిక్స్
01:00 అమ్మాయి క్యూటు అబ్బాయి నాటు రిపీట్
01:15 టాప్స్ రిపీట్
01:30 పటాస్ రిపీట్
02:00 అల్లరే అల్లరి రిపీట్
02:30 సరదాగా కాసేపు
03:00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03:30 సినిమా చూపిస్త మావ రిపీట్
సాయంత్రం
04:30 నా షో నా ఇష్టం రిపీట్
05:00 జిల్ జిల్ జిగా
06:00 అమృతం రిపీట్
06:30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07:30 తారక్ మామా అయ్యోరామ
08:00 హంగామా
09:00 పటాస్
09:30 అల్లరే అల్లరి
10:00 సరదాగా కాసేపు
10:30 నా షో నా ఇష్టం రిపీట్
11:00 పటాస్ రిపీట్
11:30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ. 6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవి (ఉ. 6:30, 11:00, మ. 3:30. రా. 7:30)
★ యోగమంత్ర (ఉ. 7:00, సా.5:30, రా. 10:30, 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ. 8:00, మ. 12:30, రా. 8:00)
★ హెల్దీ & టేస్టీ – (ఉ. 8:30, మ. 01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ. 09:00, 10:30, మ. 3:00, సా. 4:00, రా. 09:00)
★ జీవనరేఖ – విమెన్స్ హెల్త్ (ఉ. 9:30, మ. 2:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్– అంతరంగం (ఉ. 10:00, మ. 2:30, రా. 9:30)
★ విహారి (మ. 12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్దీ డయాబెటిక్ (మ. 1:30)

ఈటీవీ సినిమా

'కింగ్' నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక చిత్రమాలిక

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: అగ్ని (నాగార్జున), 10-00: మార్నింగ్ షో: మురళీ కృష్ణుడు (నాగార్జున, రజని), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: కెప్టెన్ నాగార్జున (నాగార్జున, ఖుష్బూ), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: ఆకాశ వీధిలో... (నాగార్జున, రవీనాటాండన్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: గీతాంజలి (నాగార్జున, గిరిజ), 10-00: మై ఛాయిస్ (స్పెషల్ ప్రోగ్రాం).

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ష్రింప్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ చికెన్ పాస్తా సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో – ఫ్రైడ్ స్ప్రింగ్ రోల్స్ & కాఫీ బీన్ అండ్ మూంగ్ స్ప్రౌట్స్ దోశ, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు – పాల కాయలు & మంగ్రె అగ్రి, ఉ.11.00, రా.10.45: గోరు ముద్దలు – పాల రొట్టె, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ (డయాబెటిక్ రెసిపీ) – స్పైసీ మింట్ పాప్‌కార్న్, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - ఆకాకరకాయ పులుసు, మ.12.00: టేస్ట్ ఆఫ్ ఇండియా (తమిళనాడు క్యూసైన్) - శైవ మీన్ కుజంబు, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ – కార్న్ అండ్ స్పినాచ్ సూప్, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కాఫ్" సూపర్ చెఫ్ - బెండకాయ సలాడ్, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - అజ్వాయిన్ రాజ్మా కట్‌లెట్స్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (మెక్సికన్ స్పెషల్) – బర్‌మెస్ కోకోనట్ & చికెన్ నూడుల్స్ సూప్ అండ్ టొంగ్రె, మ.1.30, రా.10.00: చట్‌పట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - పూల్ మఖనీ కర్రీ, మ.1.45, రా.7.30: ట్రెండీ ట్రీట్స్ – రాగి కుకీస్ & బేక్డ్ పొటాటో, మ.2.15, రా.10.30: ఛెఫ్స్ స్పెషల్ – కొబ్బరి పులావ్, మ.2.30: చోటా షెఫ్ – టెంకాయ పొంగణాలు, మ.3.30: ఆహారవీధిలో – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.5.15: స్నాక్స్ - తీపి ఉండ్రాళ్ళు.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీమహాగణపతి ఆలయం, బరంపురం, ఒడిశా, 5-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360⁰, 08-30 యువ (రిపీట్), 09-00 ఘంటారావం, 09-30 ఈటీవీ టాకీస్ (రిపీట్),10-00 ఘంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి (రిపీట్), **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సిద్ధి వినాయక మందిరం, రేజింతల్, సంగారెడ్డి జిల్లా, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ, 05-00 ఘంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 ఘంటారావం, 06-30 జై కిసాన్, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-00 ఈటీవీ 360⁰, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ,10-00 ఘంటారావం,10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి(రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 29-08-2017

SVBC: **ఉదయం:** 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్రనామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు(అష్టాదళ పాద పద్మారాధనసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయే - ఆంజనేయస్వామి, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 అలిమేలు మంగ చరితం - నృత్యరూపకం, 11-30 ప్రత్యేక వార్తలు + ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 భగవద్గీత - బాలవికాసం, 03-30 లక్ష్మీ తిరుపతమ్మ కథ, **సాయంత్రం:** 04-00 శ్రీదేవీ కటాక్షం, 04-30 క్షేత్రదర్శిని, 05-00 లైవ్ ఎస్.డి. సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం - శ్రీనివాసగద్యం - హనుమాన్ చాలీసా, 08-00 భక్తి చైతన్యం, 08-30 ధర్మసోపానాలు - చాగంటి, 09-00 ఆలయ దర్శనం - మహారాష్ట్ర 09-30 దేవీసప్తసతి - శ్రీ సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనికపర్వం.

భక్తి TV: **ఉదయం:** 06-00 శ్రీలలితా సహస్రం, 06-30 హనుమాన్ చాలీసా, 07-00 అర్చన, 07-30 కనకధారస్తోత్రం, 08-00 గణపతి దర్శనం, 08-30 మహాగణపతిం (లైవ్), 09-00 సంపూర్ణ రామాయణం, 11.00 ధర్మసందేహాలు, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-00 కనకధారస్తోత్రం, 05-30 హనుమాన్‌చాలీసా, 06-00 శ్రీలలితా సహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 అమృత కలశం, 08-00 మహాగణపతిం (లైవ్), 08-30 రామాయణ తరంగిణి, 09-00 జై.. జై.. గణేశా, 09-30 వినాయక వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తి విశేషాలు.

జీ తెలుగు: **ఉదయం:** 07-00 టెలీషాపింగ్, 07-30 ఓంకారం, 08-00 సినిమా: ఇద్దరమ్మాయిలతో, 11-00 కామెడి ఖిలాడీలు రిపీట్, **మధ్యాహ్నం:** 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కా బండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, **సాయంత్రం:** 04-00 కామెడి ఖిలాడీలు, 05-00 జై కృష్ణా ముకుంద మురారి, 05-30 కుంకుమ భాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా.., **రాత్రి:** 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కళ్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: బుజ్జిగాడు.

మా: **ఉదయం:** 07-00 మహాభారతం, 08-00రాశి ఫలాలు, 08-30 శ్రీవినాయక చరితం, 09-00 సినిమా: శ్రీరామదాసు, **మధ్యాహ్నం:** 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్లామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 కుంకుమ పువ్వు, 01-30 బిగ్ బాస్ రిపీట్, 03-00 సినిమా: నీకు నేను నాకు నువ్వు, **సాయంత్రం:** 05-30 ఓకె జాను, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, **రాత్రి:** 07-00 లక్ష్మీకళ్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమపువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI: **ఉదయం:** 06-00 టెలి షాపింగ్ 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: మా ఆవిడ మీదొట్టు మీ ఆవిడ చాలా మంచిది, 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మొగలి రేకులు, 02-00 అమ్మ నేను ఓ అమ్మాయి 02-30 నాగిని 2 రిపీట్, 03-00 సినిమా: బిల్లా, 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, **రాత్రి:** 07-00 నాతిచరామి, 07-30 నాగిని 2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శనీశ్వరుని దివ్య చరిత్ర, 09-00 నందిని, 09-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్.

HBO: **ఉదయం:** 06-40 రష్ అవర్ 2, 08-25 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 10-26 బ్రూస్ లీ : ది లెజెండ్, **మధ్యాహ్నం:** 11-59 మ్యాన్ ఆఫ్ స్టీల్, 02-28 ది ఇటాలియన్ జాబ్, **సాయంత్రం:** 04-26 వెల్‌కమ్ టు ది జంగిల్, 06-15 బ్యాట్‌మ్యాన్ వర్సెస్ సూపర్ మ్యాన్: డాన్ ఆఫ్ జస్టిస్, **రాత్రి:** 09-00 ది హ్యాంగ్ ఓవర్ పార్ట్ 2, 10-54 ట్రాన్స్‌ఫార్మర్స్ : రివెంజ్ ఆఫ్ ది ఫాలెన్.

చెరకు తోటల్లో జడచుట్లు



జడచుట్టిన తోట

చెరకు తోటలు పడిపోకుండా ఉండాలంటే జడచుట్టు విధానాన్ని ఆచరించాలని చెరకు ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఎం.భరతలక్ష్మి తెలిపారు.

చెరకు తోటలను జనవరి నుంచి మార్చి వరకు నాటుతారు. అవి ప్రస్తుతం పిలకదశ దాటి పెరుగుదల దశకు చేరుకున్నాయి. అక్టోబరు వరకు తోటలు ఏపుగా పెరుగుతాయి. ఈ దశలో పిలకలు గడలుగా మారి కణుపుల మధ్య దూరం పెరుగుతుంది. అక్టోబరు నెలాఖరుకు తోటలు సుమారు మూడు మీటర్ల ఎత్తువరకు పెరుగుతాయి. సాధారణంగా నవంబరులో తుఫానులు వస్తాయి. ఈ సమయంలో వర్షంతో కూడిన ఈదురు గాలులు వీస్తాయి. వర్షాల వల్ల మొక్క తల బరువు అధికమై వేర్లు బలహీన పడతాయి. దీంతో గాలులు వీసిన సమయంలో తోటలు సులభంగా పడిపోతాయి. చెరకు తోటలు పడిపోతే అనేక నష్టాలున్నాయి. వర్షాకాలంలో పడిపోయిన తోటల్లో పెరుగుదల ఆగిపోతుంది. కొన్ని గడలు విరిగిపోవడం వలన ఎలుకలు, ఉడుతలు, నక్కలు గడలను తినేస్తాయి. దీంతో దిగుబడులు తగ్గిపోతాయి. పడిపోయిన తోటల్లో చెరకు కణుపుల వద్ద వేర్లు ఏర్పడతాయి. గడల్లో నారశాతం పెరిగి బరువు తగ్గిపోతుంది. రసనాణ్యత లోపిస్తుంది. ఫలితంగా పంచదార దిగుబడులు తగ్గిపోతాయి. పడిపోయిన తోటలను నరికి గానుగాడితే ఎక్కువ శాతం మొలాసిస్‌లోకి పోయి పంచదార ఉత్పత్తి తగ్గుతుంది. పడిపోయిన తోటలోని గడలపై పగుళ్లు ఏర్పడతాయి. ఈ పగుళ్ల ద్వారా శిలీంద్ర బీజాలు వ్యాపించి గడలు కుళ్లిపోతాయి. చెరకు, పంచదార తగ్గిపోతాయి. పడిపోయిన తోట గడలు వంపులు తిరిగి ఉండటం వలన నరకడం కష్టమవుతుంది. రవాణా ఖర్చులు పెరిగిపోతాయి. కార్శి తోటల్లో ఖాళీలు ఏర్పడతాయి. బెల్లం నాణ్యత లోపిస్తుంది. ఈ నష్టాలన్నింటినీ అధిగమించాలంటే, సరైన సమయంలో చెరకు తోటలను నిలగట్టడం చాలా అవసరం. తోట పడిపోకుండా ఉండాలంటే భూమి తయారీ నుంచి ప్రత్యేక శ్రద్ధ అవసరం. లోతు దుక్కులు చేసుకోవాలి. బోదెలు లోతుగా తీసి ముచ్చులు నాటుకోవాలి. పంట వయస్సు నాలుగు నెలలు ఉన్నప్పుడు మొక్క మొదళ్లకు మట్టిని ఎగదోయాలి. పంట ఎదుగుదలను బట్టి మూడుసార్లు జడచుట్లు వెయ్యాలి. రెండు వరుసల్లోని చెరకు గడలను దగ్గరకు చేర్చి పండిన ఆకులను, ముదుర ఆకులను తాడుగా చేసి నాలుగు నుంచి ఆరు గడలను జడలోకి చేర్చి మెలిక వేస్తూ జడ చుట్టు వేసి నిలగట్టాలి. జడ చుట్టు వేసే సమయంలో మొవ్వులోని ఆరు నుంచి ఎనిమిది పచ్చని ఆకులు వదిలి, మిగిలిన ఆకులతో జడచుట్టు వెయ్యాలి. లేత ఆకులను జడలో వేస్తే మొక్క పెరుగుదల ఆగిపోయి గడలు సన్నబడి బరువు తగ్గుతాయి. గడలు నరికే సమయానికి చచ్చు గడలు ఎక్కువగా వస్తాయి. అంతేకాకుండా జట చుట్టు వేసే సమయంలో భూమిలో తగినంత తేమ ఉండాలి. లేకపోతే వరుసలోని గడలను దగ్గరకు చేర్చే సమయంలో గడలు విరిగిపోతాయి.

– న్యూస్‌టుడే, అనకాపల్లి

పశుపోషణలో జాగ్రత్తలు

వర్షాకాలం పశుగ్రాసాలకు అనుకూలంగా ఉంటుంది. వర్షాధారంగా అలసంద, పిల్లిపెసర వంటి పశుగ్రాసాల్ని మిశ్రమ పంటగా సాగు చేసుకోవాలి. అధిక విస్తీర్ణంలో పశుగ్రాసాల్ని సాగుచేసి వేసవి కాలానికి సైలేజి రూపంలో నిల్వ చేసి భద్రపరుచుకోవాలి.

★ వర్షాకాలంలో నీరు, మేత పరిసరాలు, వాతావరణం కలుషితమవటం, పశువులు ఈదుర గాలులు, వర్షపు జల్లులకు గురికావటం, కొట్టాల్లో రొచ్చు, చెత్తాచెదారం చేరటం, నత్తలుండే ప్రదేశాల్లో మేపడం, జోరీగలు, గోమార్లు, దోమల సంఖ్య పెరగటం, వ్యాధిగ్రస్త పశువుల కళేబరాలను ఆరుబయట పడేయటం వల్ల పశువులకు గొంతువాపు, జబ్బవాపు, గాలికుంటు, దొమ్మ తదితర అంటువ్యాధులు, జీర్ణాశయపు జలగవ్యాధి, కుందేటివెర్రి, థైలేరియాసిస్ వంటి వ్యాధులు కూడా సోకుతాయి. వ్యాధుల నివారణకు శుచి-శుభ్రత పాటించాలి. నీరు, మేత కలుషితం కాకుండా చూడాలి. క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలి.

★ దోమలు, పేలు, మిన్నల్లులు వంటి బాహ్యపరాన్నజీవుల నిర్మూలనకు మందులు పిచికారీ చేస్తుండాలి. తడిసిన, కుళ్ళిన గడ్డిని మేపకూడదు. దాణా, పశుగ్రాసాలు తడిసి బూజు చేరకుండా భద్రపరచాలి.

★ పశువుల నీటి తొట్టిల్లో అయోడోఫర్, మెడిక్లోర్ వంటి మందుల్ని కలుపాలి. మురుగునీరు వెంటనే పోయేలా చూడాలి.

★ ఉరుములు, మెరుపులు, వర్షపు జల్లుల సమయంలో పశువులను బయటకు వదలకూడదు.

★ వర్షాకాలంలో పాకల్లో తేమ ఎక్కువగా ఉంటే ఫుట్‌రాట్ వంటి గిట్టల సమస్యలు ముఖ్యంగా సంకరజాతి ఆవుల్లో ఉత్పన్నమవుతాయి. కాబట్టి పాకల్లో నేలను పొడిగా ఉంచాలి. ఫుట్‌రాట్ చికిత్సకు మందులు వాడాలి.

అతిక్రమణకు తప్పదు భారీ మూల్యం!

ఈ-చలానాతో పారదర్శకంగా పోలీసు సేవలు

జిల్లాలో ప్రారంభమైన నూతన విధానం

వాహనం నడపడానికి ప్రాథమిక అర్హత అయిన లైసెన్స్ ఉండదు.. కొంతమంది వద్ద సీబుక్ ఉండదు. వాహనానికి బీమా సైతం చేయించరు.. నీ మేలుకోరి చెబుతున్నామని పదేపదే ప్రచారం చేస్తున్నా చాలామంది శిరస్త్రాణం ధరించరు.. పోలీసులు వాహనాన్ని అడ్డగించి కేసులు నమోదు చేసే సమయంలో మాత్రం తమ పలుకుబడిని, పరిచయాలను ఉపయోగించి ఆ క్షణానికి ఏదోలా బయటపడుతుంటారు. ఇదీ చాలాచోట్ల నిత్యం జరిగే తంతు. ఇకపై ఈ పప్పులు ఉడకవంటున్నారు పోలీసులు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులకు ఈ-చలానా రూపంలో నూతన యాప్‌ను అందించింది. ఎస్.ఐ.లు, సీఐలు, ఇతర అధికారులకు ఈ మొబైల్ అప్లికేషన్‌ను అందుబాటులోకి తీసుకురావడంతో తాజాగా ఆన్‌లైన్ విధానంలోనే ట్రాఫిక్ అతిక్రమణదారుల నుంచి అపరాధ రుసుం వసూలు చేయడం ప్రారంభించారు.



వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు (దాచిన చిత్రం)



వాహనాల రాకపోకలపై పర్యవేక్షణ వ్యవస్థ

న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

డేటా ఇవాల్వ్ డెవలపర్స్ ఆధ్వర్యంలో రూపొందించిన ఈ-చలానా ఫర్ ఆంధ్రప్రదేశ్ ట్రాఫిక్ పోలీస్ పేరుతో రెండురోజుల కిందటే జిల్లాలోని పోలీసు అధికారులకు నూతన అప్లికేషన్‌ను అందించారు. గూగుల్ ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకున్నాక వాటికి ప్రత్యేకంగా యూజర్ నేమ్‌లు, పాస్‌వర్డ్‌లు అందించారు. ఇకపై ఎక్కడైనా ట్రాఫిక్ ఉల్లంఘనులపై కేసులు నమోదు చేయాలనుకునేటప్పుడు మొబైల్‌తో పాటు ఓ ప్రింటరు, ఓ స్వైపింగ్ యంత్రాన్ని కూడా నేరుగా వాహనంలోనే తీసుకెళ్లే విధంగా రూపొందించి అందుబాటులోకి తీసుకొచ్చారు. కేసుల నమోదు సమయంలో నేరుగా నగదు రూపంలో గానీ, ఏటీఎం కార్డు ద్వారా స్వైపింగ్ చేసి అపరాధరుసుంను చెల్లించే వెసులుబాటు కల్పించారు. లేకుంటే రశీదుతో వెళ్లి మీ-సేవ, ఏపీ ఆన్‌లైన్ కేంద్రాల్లో సైతం రుసుం చెల్లించొచ్చు.



ఈ-చలానా మొబైల్ యాప్

పారదర్శకంగా..

వాహనాల తనిఖీల్లో భాగంగా కేసులు నమోదు చేసిన సమయంలో సిగ్నల్ జంపింగ్, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సెల్‌ఫోను డ్రైవింగ్, నో పార్కింగ్, ట్రిపుల్ డ్రైవింగ్, శిరస్త్రాణం లేకుండా వాహనాన్ని నడపడం వంటి వాటిలో వేటిని ఉల్లంఘిస్తున్నారో అప్లికేషన్‌లో టిక్ మార్క్ చేస్తే ఆయా ఉల్లంఘనలన్నింటికీ కలిపి ఎంవీఐ చట్టం ప్రకారం అపరాధరుసుం మొత్తాన్ని సూచిస్తుంది. ఆయా సమయంలో వాహనం నడుపుతున్న వ్యక్తి ఫొటోను సైతం తీసి జత చేసే వెసులుబాటు ఉంది. గతంలో వాహనానికి సంబంధించిన దస్త్రాలు లేకపోయినా నామమాత్ర అపరాధరుసుం విధించడం జరుగుతుండేది. ఇకపై ఒకసారి నమోదు చేశాక అపరాధరుసుం మొత్తాన్ని తప్పనిసరిగా చెల్లించాల్సి ఉంటుంది.

అక్రమార్కులకు అడ్డుకట్ట...

ఈ-చలానా అప్లికేషన్‌లో వాహనం నంబరును టైప్ చేస్తే యజమాని వివరాలు తక్షణమే లభిస్తాయి. డ్రైవింగ్ లైసెన్స్ నంబరు, సీబుక్ వివరాలు నమోదు చేసినా ఆయా యజమానుల పేర్లు తక్షణమే తెలుసుకోవచ్చు. దొంగిలించబడిన వాహనంతో పోలీసులకు పట్టుబడితే ఆ వాహనం నంబరును అప్లికేషన్‌లో నమోదు చేసిన వెంటనే వాహనం గత చరిత్రను తెలుసుకునేవిధంగా రూపొందించారు. దీంతో అటువంటి వాహనాలు, వాటిని నడుపుతున్నవారిని తక్షణమే అదుపులోకి తీసుకునే అవకాశం ఉంటుంది.

బహుళ ప్రయోజనం...



విధినిర్వహణలో ఏపీ ఈ-చలానా పోలీసు అప్లికేషన్ ఉపయోగపడుతుంది. వాహన చోదకులతో వాగ్వాదానికి తావులేకుండా ఫొటో ఆధారాలతో కేసులు నమోదు చేయవచ్చు. నిబంధనలు అతిక్రమించినవారు తక్షణమే అపరాధ రుసుంను చెల్లించాల్సిన అవసరం లేకుండా 15 రోజులు గడువు తీసుకోవచ్చు. చోరీకి గురైన వాహనాలు, గతంలో కేసులు నమోదైన వాహనాలు, వాహనాల లైసెన్స్‌దారులపై నమోదైన నిబంధనల అతిక్రమణల కేసుల వివరాలను అక్కడికక్కడే తెలుసుకోవచ్చు. మొబైల్ అప్లికేషన్‌తో పాటు స్వైపింగ్ యంత్రం, ప్రింటరును జిల్లాలోని సీఐలు, ఎస్.ఐ.లకు మూడురోజుల కిందటే అందజేశాం. ప్రస్తుతం కేసుల నమోదు ప్రక్రియ జరుగుతోంది. ఈ విధానంతో పారదర్శకత పెరుగుతుంది.

–సీహెచ్.వివేకానంద, డీఎస్పీ, కాశీబుగ్గ

భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలు



ఇచ్ఛాపురం అచ్చమ్మపేటలో మహాలింగార్చన కార్యక్రమంలో భక్తులు

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : వినాయక నవరాత్రి ఉత్సవాలను మండలంలో ఆడంబరంగా నిర్వహిస్తున్నారు. కవిటి, బెలగాం, కొజ్జిరియా, కమలాయిపుట్టుగ, దుగానపుట్టుగ, కపాసుకుద్ది, రాజపురం తదితర గ్రామాల్లో సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. కొన్నిచోట్ల మూడురోజు నిమజ్జన కార్యక్రమం జరిపారు. సమీపంలోని నదీ పరివాహక ప్రాంతాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. మంటపాల వద్ద నిత్యం భజనలు, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : ఇచ్ఛాపురం పట్టణంలో పోటాపోటీగా ఏర్పాటు చేసిన గణపతి మంటపాల్లో అంతేస్థాయిలో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రత్యేక అలంకరణలు, సాంస్కృతిక పోటీలు ఏర్పాటు చేస్తున్నారు.

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అప్పన్నపేట గణపతి పీఠంలో సోమవారం 58 మంది మహిళలతో సామూహిక కుంకుమ పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. బెల్లుపడ అచ్చమ్మపేటలో ఏర్పాటు చేసిన సిద్ధిబుద్ధి సమేత మహాగణపతి పీఠంలో మహాలింగార్చన వేడుక నిర్వహించారు. గణపతి పూజ, పుణ్యాహవచనం, రుద్రారాధన, అభిషేకాలను నిర్వహించారు. మంగళవారం కుంకుమ పూజలను నిర్వహిస్తున్నట్లు ఉత్సవ కమిటీ ప్రతినిధులు తెలిపారు.



ఇచ్ఛాపురం సూర్యాలాడి వద్ద



కవిటిలో వినాయకుడు

కవిటి, న్యూస్‌టుడే : మండలంలో వినాయక చవితి పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. కవిటి ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలకు రోజంతా పూజలు, భజనలు చేస్తున్నారు. అలాగే వివిధ గ్రామాల నుంచి తీసుకువస్తున్న విగ్రహాలను కవిటి తీరంలో నిమజ్జనం చేస్తున్నారు.

సోంపేట, న్యూస్‌టుడే: వినాయక నవరాత్రి ఉత్సవాలు ఊరూరా కనులపండువగా నిర్వహిస్తున్నారు. సోంపేట, బారువ, జింకిభద్ర, బెంకిలి, పలాసపురం, మామిడిపల్లి తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాల వద్ద సోమవారం కుంకుమపూజలు, హోమాలు జరిగాయి. రాత్రి వేళల్లో పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఉత్తమ గణపతి మంటపాలకు పురస్కారాలు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : ఆయా కమిటీలను ప్రోత్సహించేందుకు ఉత్తమ గణపతి మంటపాలకు ఏటా ఇస్తున్నట్లే ఈ ఏడాది కూడా పురస్కారాలను అందిస్తామని ఇచ్ఛాపురం వినియోగారులు సంక్షేమ సంఘ ప్రధాన కార్యదర్శి దేవేంద్రబెహర పేర్కొన్నారు. మండప ఏర్పాటు, ఆకర్షణీయ అలంకరణ, శాస్త్రోక్త పూజ, క్రమశిక్షణ, ప్రజాకర్షణ తదితర విభాగాల్లో నిపుణులు, స్థానిక ప్రజలు సూచించిన మేరకు మహా, విశిష్ట, విశేష పురస్కారాలు చివరి రోజున అందిస్తామని చెప్పారు.



ఇచ్ఛాపురం అప్పన్నపేటలో..




దూగానపుట్టుగలో వినాయక నిమజ్జనం




సోంపేట నేతాజీనగర్‌లో..



రాజపురంలో..



పోలమ్మ మందిరం వద్ద బాహుబలి వినాయకుడు



ఇచ్ఛాపురం గోరీవీధి-రథం వీధి కూడలిలో



ఇచ్ఛాపురం డబ్బూరివీధి కూడలిలో



కవిటిలో ఊరేగిస్తున్న దృశ్యం

హాయ్! బుజ్జీ!!

అక్క బాటలో నడిచేద్దామా!



సింధు అక్క తెలిసే ఉంటుందిగా... పరిచయం చేయక్కర్లేని పేరు... బ్యాడ్మింటన్‌లో దూసుకుపోతోంది.... అమధ్య ఒలింపిక్స్‌లో పతకం పట్టేసి బోలెడంత పేరు తెచ్చేసుకుంది... మరి ఇప్పుడైతే ఏకంగా ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రజతం సంపాదించేసింది... ఇది మొదటిసారేం కాదు... ఇది వరకే ఈ అక్కకు ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో రెండు పతకాలొచ్చాయి... అయితే ఇవన్నీ ఒక్కసారిగా వచ్చిపడలేదు.... ఎంతో శ్రమ, సాధనతో సాధ్యమయ్యాయి.... మరి సింధు అక్క అన్ని విజయాలు ఎలా సాధిస్తుందో తెలుసుకుందామా!

ఈ రోజు జాతీయ క్రీడా దినోత్సవం

ఇన్నిన్ని విజయాలు... భలే భలే పతకాలు... వరుసగా ఒక్కొక్కటిగా సింధు అక్క దగ్గరకొచ్చేస్తున్నాయ్. ఆమె లక్ష్యాలకు గెలుపు సూత్రాలేంటో చూద్దాం.. వాటిని మనమూ పాటించేద్దాం. ఎక్కువ ఇష్టపడుతున్నది అటు ఆటైనా ఇటు చదువైనా గెలుపు మంత్రంతో దూసుకుపోదాం. క్రమశిక్షణ, ప్రణాళిక, పట్టుదలతో అనుకున్నది సాధించేద్దాం. ఇంతకీ అక్క ఇందుకు ఏం చేసిందో ముందు చూద్దాం.

సింధు అక్క చిన్నప్పుడు సరదాగా బ్యాడ్మింటన్ ఆట ఆడటం మొదలుపెట్టింది. దానిపైనే ఎంతో ఇష్టం పెంచుకుంది. బ్యాడ్మింటన్ క్రీడాకారుడు గోపీచంద్‌ని ఆదర్శంగా తీసుకుని ఎనిమిదేళ్ల వయసు నుంచే ఈ ఆటలో ముందుకు నడిచింది. అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడానికి కష్టపడింది.

నిజానికి ఈ అక్క వాళ్ల అమ్మానాన్న వాలీబాల్ క్రీడాకారులు. చిన్నప్పుడు వాళ్ల నాన్న వాలీబాల్ ఆడుతుంటే పక్కనే ఉన్న కోర్టులో ఈ అక్క బ్యాడ్మింటన్ ఆడేది. ఆ ఆసక్తి మరింత పెంచుకుని బ్యాడ్మింటన్‌లోనే శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రకరకాల పోటీల్లో ఆడేది. మీకు తెలుసా? సింధు అక్క అంత చిన్నవయసులోనే ఎప్పటికప్పుడు లక్ష్యాన్ని గురిగా పెట్టుకునేది. తన ముందున్న పోటీనే కసిగా ఆడేది. అలా అండర్ - 10లో ఆడితే అందులో గెలవడమే తన లక్ష్యం. అండర్ - 13లో ఆడుతున్నప్పుడు ఆ స్థాయిలో విజయం సాధించాలి అనుకునేదట. అంచెలంచెలుగా మెరుగ్గా ఆడటం నేర్చుకుంది. ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఒక్కో మెట్టు ఎక్కి ఇలా ముందుకు వెళ్లాల్సిందే.



మనం పరీక్షలకు ముందు ఉదయాన్నే లేచి చదువుకోమంటే మారాం చేస్తాం. .. కానీ ఈ అక్క తన విజయాల కోసం చిన్నప్పటి నుంచే బోలెడంత సాధన చేసేది. అండర్ - 10 నుంచే గోపీ చంద్ దగ్గర శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టింది. రోజూ గంటల తరబడి కష్టపడేది. ఒలింపిక్స్ సమయంలోనైతే మూడు నెలల ముందు నుంచే సాధన చేసేది. ప్రణాళికతో ముందుకెళ్లింది. బలహీనతల్ని అధిగమించడానికి తగిన జాగ్రత్తలు తీసుకుంది. ఫిట్‌నెస్ కోసం తనకెంతో ఇష్టమైన ఐస్‌క్రీం, బిర్యానీలాంటి వాటిని తినడం కూడా మానేసిందట. ఒకసారి గెలిచానని అలాగే ఉండిపోకుండా మళ్లీ కొత్త లక్ష్యం పెట్టుకుంటూ దానికోసం మళ్లీ శ్రమిస్తూనే ఉంది.

■ 'ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే లక్ష్యాల్ని ఏర్పాటు చేసుకుంటూ ముందుకు వెళ్లాలి. ఓటమితో ఆగిపోవద్దు. కష్టపడాలి. త్యాగాలు చేయాలి. అన్నింటికీ మించి భయం లేకపోవడమే మన అతి పెద్ద బలం' అంటూ మనకు సందేశం ఇస్తోంది సింధు అక్క. మనమూ ఈ అక్కను ఆదర్శంగా తీసుకుందాం. మనకు నచ్చిన రంగంలో గెలుపు కోసం ఇప్పటి నుంచే ముందుకు నడుద్దాం. ఏమంటారు మరి!?

2012- వరల్డ్ ర్యాంకింగ్స్‌లో చోటు	2013- ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో కాంస్యం	2014- ప్రపంచ ఛాంపియన్ షిప్‌లో కాంస్యం	2016- ఒలింపిక్స్‌లో రజతం	2017- తాజా ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో రజతం

జీవితానికి కొలమానం డబ్బు కాదు సంతృప్తి, సంతోషం

- భర్తృహరి

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Exact = సరైనది
- సుతుడు = కొడుకు

నవ్వుల జల్లులు!

కిట్టు: నాకు చాలా భయంగా ఉందిరా...

బిట్టు: ఎందుకు?

కిట్టు: మన బడిలో ప్రదర్శనకు ఉంచిన బొమ్మను పగలగొట్టేశాన్రా...

బిట్టు: ఎంత పనిచేశావురా. అసలే ఆ బొమ్మ వందేళ్ల క్రితందట.

కిట్టు: అయితే ఫర్వాలేదులే. నేనింకా కొత్తదేమో అనుకున్నా!

టీచర్: రఘూ! ఈ మధ్య బడికి రావట్లేదేంటి?

రఘు: మీరే కదా టీచర్! ఇంటి దగ్గర కష్టపడి చదవమన్నారు!

- బి. రామారావు, నిజామాబాద్

ఒకే ఒకటి

ఆధారాలతో తెలుగు పదాలు నింపండి

1. Poet క
2. Dream క
3. Elephant క
4. Eye క
5. Frog క
6. Stick క
7. Story క
8. Pen క

- కె.గోపాల పిళ్లై, సంత పేట


చిలిపి ప్రశ్న


విదేశాల్లో ఉన్న వారు ఇక్కడి బంధువులతో ఎలా మాట్లాడతారు?

- గుడ్ల అన్నాజీరావు, పొందూరు

ఎవరు భిన్నం?

a


b


c


పట్టికలో పదాలు

ఇక్కడి పదాలు పట్టికలో ఉన్నాయి. కనుక్కోండి

O	X	B	E	N	O	H	P	O	X	A	S
T	R	I	A	N	G	L	E	M	A	X	A
T	E	P	M	U	R	T	A	C	Y	F	C
K	C	J	Q	K	F	R	C	L	A	L	L
Z	O	L	H	I	I	O	O	C	O	U	A
Y	R	U	O	M	R	P	I	J	L	T	R
P	D	G	B	D	H	N	N	T	L	E	I
I	E	A	I	O	O	A	I	U	E	M	N
A	R	O	N	M	B	P	R	B	C	U	E
N	N	E	R	Z	Y	C	R	A	S	R	T
O	S	A	O	R	G	A	N	A	D	D	F
T	H	R	A	T	I	U	G	O	H	I	K

ACCORDION, BANJO, CELLO, CLARINET, DRUM, FLUTE, GUITAR, HARMONICA, HARP, MARIMBA, ORGAN, PIANO, RECORDER, SAXOPHONE, TRIANGLE, TRUMPET, TUBA, XYLOPHONE

జవాబులు: ఒకే ఒకటి: 1. కవి 2. కల 3. కరి 4. కన్ను 5. కప్ప 6. కర్ర 7. కథ 8. కలం

చిలిపి ప్రశ్న: ఫోన్లో ఎవరు భిన్నం : a


డాల్ఫిన్లు గుంపులుగా నిద్రిస్తాయా?



ప్రశ్న: డాల్ఫిన్ల సంగతులేంటి? అవి గుంపులుగా నిద్రిస్తాయట నిజమేనా?

- షేక్ బికారి, హైదరాబాద్

జవాబు: డాల్ఫిన్లు సముద్రపు నీటిలో నివసించే వేల్స్ జాతికి చెందిన అతి తెలివైన క్షీరదాలు. ఇవి ప్రపంచవ్యాప్తంగా లోతైన సముద్రపు నీటిలో చేపల్ని ఆహారంగా తీసుకుంటూ జీవిస్తాయి. ఇవి మామూలుగా బూడిద రంగులో ఉంటాయి. వీపు భాగం మాత్రం నల్లగా ఉంటుంది. డాల్ఫిన్లు చలాకీతనానికి పేరొందినవి. ఇవి నీటి నుంచి ఉపరితలంలోని గాల్లోకి గెంతుతూ చూపరులకు ఆహ్లాదం కల్గిస్తాయి. సముద్రంలో నావల వెంటే ఈదుతుండటం వాటికి సరదా. ఆవిధంగా అవి తమ శక్తి, సామర్థ్యాలను పెంపొందించుకుంటాయని శాస్త్రవేత్తల భావన. ఇవి ఒంటరిగా ఉండకుండా ఐదు నుంచి వందల సంఖ్యలో గుంపులుగా ఉంటాయి.



జీవశాస్త్రజ్ఞుల పరిశోధన ద్వారా డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు అవి నీటిలో ఒక వృత్తాకార మార్గంలో ఈదుతూ ఉంటాయి. అవి నిద్రించేటప్పుడు ఒక సమయంలో వాటి మెదడులోని సగభాగం మాత్రం నిద్రావస్థలోకి జారుకుంటుంది. మిగతా సగం మేల్కొని ఉంటుంది. అందువల్ల మందలోని ఒక్కో డాల్ఫిన్ ఆ మంద నుంచి విడిపోకుండా వాటితో కలిసే ఉండటానికి వీలవుతుంది. డాల్ఫిన్లు మేలుకొని ఉన్నప్పుడు ఈలల ద్వారా సంకేతాలు పంపుకుంటాయి. తద్వారా అవి ఒక దాని ఉనికిని మరొటి సులభంగా కనిపెట్టగలవు. కానీ అవి నిద్రలో ఉన్నప్పుడు అలా శబ్దాలు చేస్తే శత్రువులను ఆ ధ్వనులు ఆకర్షిస్తాయి. అందువల్ల వాటి ప్రాణాలకే ప్రమాదం. అందుకే డాల్ఫిన్లు నిద్రపోతున్నప్పుడు ఒంటరిగా ఉండకుండా గుంపులుగా ఏర్పడి వృత్తాకార మార్గంలో నిశ్శబ్దంగా తిరుగుతూ ఉంటాయి.

- ప్రొ॥ ఈ.వి.సుబ్బారావు, హైదరాబాద్

వరాల జిలుగు... మన తెలుగు

జిల్లాలో ఎందరో మహానుభావులు, కవులు, రచయితలు తమ రచనలతో తెలుగు భాషను సుసంపన్నం చేస్తే, మరి కొన్ని సంస్థలు, గ్రంథాలయాలు తెలుగు వెలుగుకు తమ వంతు కృషిచేస్తున్నాయి. కొన్ని ప్రభుత్వకార్యాలయాల్లో తెలుగు భాషలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు చేస్తూ తమ భాషాభిమాన్ని చాటుతున్నాయి. మరెన్నో కళాశాలలు, పాఠశాలల ఉపాధ్యాయులు తెలుగు బాషావికాసానికి విద్యార్థిని, విద్యార్థుల్లో తెలుగుపట్ల ఆసక్తి పెంపొందించడానికి కృషి చేస్తున్నాయి. 29తేదీన తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా ఈనాడు అందిస్తున్న కథనం.

-న్యూస్‌టుడే, శ్రీకాకుళం సాంస్కృతికం

నేడు తెలుగు భాషా దినోత్సవం

తెలుగు భాషా ఉద్యమ పితామహుడు



గిడుగు వెంకటరామమూర్తి

తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామమూర్తి(1863 ఆగస్టు 29-1940 జనవరి 22). గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకు వచ్చి నిత్య వ్యవహారంలో భాషలో ఉన్న అందాన్ని, వీలును తెలియజేసిన గొప్ప వ్యక్తి. ఆంధ్రదేశంలో వ్యవహారిక భాషోద్యమానికి మూల పురుషుడు గిడుగు. ఉద్యమం వల్ల ఏకొద్ది మందికో పరిమితమైన చదువు వ్యవహారిక భాషలో సాగి, అందరికి అందుబాటులోకి వచ్చింది. గిడుగు రామమూర్తి జయంతి ఆగస్టు 29 కావడంతో ఆ రోజును తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం.



గిడుగు జయంతి సందర్భంగా తెలుగు.. వెలగాలని కోరుతూ సైకత శిల్పం రూపొందిస్తున్న ఎల్‌ఎన్‌పేటకు చెందిన తరణీప్రసాద్ మిశ్రా

–న్యూస్‌టుడే, ఎల్‌ఎన్‌పేట



బొమ్మలతో బోధన చేస్తున్న శారద

భావి పౌరులకు వెలుగులద్ది...

తెలుగు భాషాభివృద్ధి భావితరమే కీలకం. వీరి తెలుగు భాషను నేర్చుకునే ఆసక్తి కల్పించాలి. వారిలో ఆసక్తిని పెంచేందుకు 2007 నుంచి పాటలతో, కథలతో కృషి చేస్తున్నా. 1 నుంచి 8వ తరగతి విద్యార్థులకు తెలుగు భాషలో ఉన్న 80 పాఠ్యాంశాలను కేసెట్లు రూపొందించి పాఠశాలల్లో వినిపించి వారిలో మాతృభాషపై మమకారం పెంచా. చిన్నారులకు భాషపై పట్టుకల్పిస్తే చాలు భాష జీవిస్తుంది.

-శారద, ఉపాధ్యాయురాలు, పాతపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల



కథానిలయంలో పుస్తకాలు

భాషా సేవలో.. కథానిలయం



నగరంలో విశాఖ'ఎ'కాలనీలో రెండుదశాబ్దాల క్రితం ప్రారంభించిన కథానిలయం తెలుగు భాషవ్యాప్తికి విశేష కృషి చేస్తోంది. 1910 సంవత్సరం నుంచి కథలను సేకరించి పదిలపరుస్తున్నాం. గురజాడ నుంచి ఇప్పటి వరకు వాడుకభాషలో వాడుక భాషలో వచ్చిన కథలను సేకరించాం. కథానిలయం వెబ్‌సైట్‌లో కావాల్సిన కథను చదువుకునే విధంగా అందిస్తున్నాం. సుమారు 25వేల తెలుగు పుస్తకాలు, 25వేల పత్రికలు, లక్షకథలు వరకు పదిల పరిచాం. వాడుక తెలుగు భాషకు కథానిలయం ఎనలేని కృషి చేస్తోంది. శ్రీకాకుళ సాహితీ సంస్థ ఏర్పాటు చేసి తెలుగుభాషవికాసానికి కృషిచేస్తున్నాం. ఇప్పటివరకు 30పుస్తకాలను ఆవిష్కరించడమే కాకుండా ప్రతినెల సాహితీ గోష్ఠులను నిర్వహిస్తున్నాం.

- డా.బి.వి.ఎ.రామారావు నాయుడు, కథానిలయం అధ్యక్షుడు


వ్యవహారిక పద గుర్తింపు



శంకరరావు

ఆయనకు తెలుగు భాషంటే ఆరో ప్రాణం. భాషకు ప్రాణం పోసేందుకు తన వంతు కంకణం కట్టుకున్న ఉపాధ్యాయుడు పాలకొండకు చెందిన బౌరోతు శంకరరావు. ప్రతీనెలా క్రమం తప్పకుండా పాలకొండలో సదస్సులు నిర్వహిస్తూ భాషను బతికిస్తున్నారు. కవిసమ్మేళనాలు నిర్వహించడంతో పాటు విద్యాసంస్థల్లో తెలుగుభాష గొప్పతనాన్ని వివరిస్తున్నారు. సంతకం కూడా తెలుగులోనే చేసే ఈయన తెలుగుభాష గొప్పతనాన్ని తెలియజేసే తాళ్లపత్ర గ్రంథాలను సేకరించారు. శంకరవచనాలు, కరోపనిషిత్తు, బశ్రావ్ సూక్తులు, తెలుగుపద్యాలు రచిస్తూ భాషకు సేవచేస్తున్నారు. సూర్యచంద్ర కళాసాహితి సంస్థను స్థాపించి తెలుగుభాషపై సేవ చేస్తున్నారు. పలు అష్టావధాన కార్యక్రమాల్లోనూ పాలుపంచుకున్నారు. ప్రస్తుతం ఇతర భాషల ప్రభావం వల్ల మనంమాట్లాడే తెలుగులో తెలియకుండానే తెలుగుకు బదులు ఇతర భాషాపదాలు దొర్లుతున్నాయి. ఆ పదాల స్థానే తెలుగులోనే మాట్లాడే విధంగా వ్యవహారిక తెలుగుపదాలను ఈయన సేకరిస్తున్నారు. ప్రతిఒక్కరూ నిత్యజీవితంలో తెలుగు భాషలోనే మాట్లేడేలా చూడాలన్నది ఈయన కల.

- న్యూస్‌టుడే-పాలకొండ గ్రామీణం



తెలుగు రచయితల వేదిక

శ్రీకాకుళం నగరంలో 2008లో తెలుగురచయితల వేదికను ప్రారంభించి తెలుగుభాషసేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం. ఉగాదివేడుకలను, తెలుగుభాషాదినోత్సవాన్ని, ప్రముఖ కవులు, రచయితలు వర్ధంతులు, జయంతులను నిర్వహిస్తున్నాం. ప్రతి నెల సాహితీ గోష్ఠులు నిర్వహిస్తున్నాం. సామాజిక, సాహితీ, కళా రంగాల ప్రముఖులను సత్కరిస్తున్నాం.

- ఉత్తరావిల్లి నాగేశ్వరరావు, ఆర్.వి.రమణమూర్తి, తెరవే అధ్యక్ష కార్యదర్శులు.



తెరవే ఆధ్వర్యంలో పోటీల్లో విజేతలకు బహుమతి ప్రదానం (పాతచిత్రం)

అభిమానం...




సాహితీవృక్షం రూపొందించి ప్రదర్శించిన రాజారావు (దాచినచిత్రం)

పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు తెలుగు భాషాభిరుచిని కలిగించేందుకు వారితో వివిధ రకాల వ్యాసాలు, రచనలు చేయించి పుస్తకాలుగా ప్రచురించారు సత్యవరంలో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న కె.వి.రాజారావు. ప్రపంచతెలుగు మహాసభల్లో విద్యార్థులతో నాటికను ప్రదర్శింపజేశారు. తెలుగు బాషా సౌందర్యాన్ని, జాతీయాలను, సామెతలను విద్యార్థులతో బుర్రకథల రూపంలో ప్రదర్శించారు. భాషపై అభిమానంతో సాహితీవేత్తలతో కూడిన సాహితీ వృక్షాన్ని ఆవిష్కరించారు. బాలలతో తెలుగుభాషలో సాహిత్యాన్ని, కవిత్వాన్ని రాయించి ప్రచురించారు. ప్రతిఏటా తెలుగు భాషాదినోత్సవం సందర్భంగా విద్యార్థులకు తెలుగుభాషలో పోటీలు నిర్వహిస్తుంటారు.

నరసన్నపేట పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న పి.ఎస్.నాగరాజు పాఠశాలలో పిల్లలతో కథలు, కవితలు, వ్యాసాలు రాయించి సంకలనాలుగా ప్రచురిస్తున్నారు. పిల్లల్లో అంతర్లీనంగా ఉన్న తెలుగుభాష, సృజనశక్తిని వెలికి తీసేందుకు కృషిచేస్తున్నారు.

మమకారం...



సత్యవరం పాఠశాల విద్యార్థులు రూపొందించిన పసిడిపలుకులు పుస్తకం

విద్యార్థిని, విద్యార్థుల్లో తెలుగుభాషాభిరుచిని కల్పిస్తూ వారితో రచనలు చేయించి, పుస్తక సంకలనాలు ప్రచురింపచేస్తున్నాయి పలు పాఠశాలలు, ప్రభుత్వ కళాశాలలు. విద్యార్థులు నూతన ఒరవడితో రచించిన పలురకాలవ్యాసాలు కథలు, ఇతర ప్రక్రియల్లో రాసిన వాటిని సంకలనాలు ప్రచురిస్తున్నాయి. శ్రీకాకుళంలో డిగ్రీ, పీజీ చదివే విద్యార్థులు కవితలు, వ్యాసాలు రాస్తూ వివిధ తెలుగుభాషాసదస్సుల్లో పాల్గొంటున్నారు. గురజాడ పై వ్యాసాలు, కవితలు రాసి పుస్తకరూపంలో తెచ్చారు. శ్రీశ్రీపై చక్కని ఆడియో, వీడియో విడుదల చేశారు. డిగ్రీ ప్రథమ, ద్వితీయ, తృతీయ తరగతుల విద్యార్థులకు స్టడీమెటీరియల్ విద్యార్థులే తయారు చేసి, తెలుగు భాష గొప్పదనాన్ని అతిథి ప్రసంగాలు, సదస్సులు నిర్వహించి తెలియజేస్తున్నారు. ప్రముఖ కవుల వర్ధంతి, జయంతులు నిర్వహించడమేకాక నాటి ప్రాచీనకవులు నుంచి నేటి ఆధునిక కవుల జీవిత చరిత్రలు, ఛాయాచిత్రాల ఆల్బమ్ తయారు చేసి తెలుగుభాషపై మమకారాన్ని చూపుతున్నారు.

ఎక్కువ పదాలు తెలుసుకోవాలి



తెలుగుకు సంబంధించి ఎక్కువ పదాలు తెలుసుకోవాలి. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా నేర్చుకోవాలి. సివిల్స్, ఇతర వాటికి తెలుగులోనే సిద్ధం కావలంటే తప్పనిసరిగా ఎక్కువ తెలుగు పదాలు అవసరం. తెలుగు భాషను అన్ని కోణాల్లో ఇంకా అభివృద్ధి పర్చుకోవాలి. తెలుగుకు ఎనలేని ప్రాధాన్యం ఉంది. గతం కంటే ప్రస్తుతం తెలుగు మంచి ప్రాచుర్యం పొందింది. ఐటీడీఏకు సంబంధించి అన్ని దస్త్రాలు, కంప్యూటర్‌లో నిక్షిప్తం చేసే అంశాలు తెలుగులోనే జరపాలని ఉన్నా ఈ-ఆఫీస్ కనుక తెలుగు సాఫ్ట్‌వేర్ లేకపోవడంతో ఇబ్బంది కలుగుతోంది. చిన్నచిన్నవి, సులువైనవి, సెలవు చీటీలు వంటివి తెలుగులో ఇచ్చేలా చర్యలు చేపడుతున్నాం.

-లోతేటి శివశంకర్, ప్రాజెక్టు అధికారి(పీవో), ఐటీడీఏ, సీతంపేట


కాలువల్లేక నీటికి మార్గం ఏర్పాటు చేసుకుంటున్న దృశ్యం

గ్రామీణ ప్రాంతాల్లో అద్దంలా పక్కా రహదారులు నిర్మిస్తున్నప్పటికీ మురుగు కాలువల తీరుతో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారవుతోంది. ఈ పరిస్థితులను అధిగమించేందుకు ప్రభుత్వం భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణానికి ప్రాధాన్యం ఇచ్చింది. ఈ నేపథ్యంలో భూగర్భ మురుగు నీటి వ్యవస్థను ప్రోత్సహించేందుకు గత కొన్నేళ్లుగా ప్రభుత్వం పలు పరిశోధనలు చేసింది. చివరకు ఈ విధానం వైపు మొగ్గు చూపి కార్యాచరణకు రంగం సిద్ధం చేసింది. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణానికి ప్రభుత్వం పరిపాలనా ఆమోదం తెలుపుతూ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె.ఎస్. జవహార్‌రెడ్డి ఈ నెల 23వ తేదీన ఉత్తర్వులు జారీ చేశారు.

భూగర్భం...ఆమోదయోగ్యం!


నరసన్నపేట ప్రధాన రహదారిపై మురుగు

న్యూస్‌టుడే, నరసన్నపేట

● భూగర్భ మురుగునీటి వ్యవస్థ వైపు ప్రభుత్వం అడుగులు
● రూ.34 కోట్లతో 136 కి.మీ. నిర్మాణానికి పరిపాలనా ఆమోదం

పంచాయతీలకు పారిశుద్ధ్యం నిర్వహణ భారంగా మారింది. తరచూ మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టేందుకు పెద్ద ఎత్తున నిధులు ఖర్చు చేయాల్సి వస్తోంది. అంతేకాకుండా రహదారులపై మురుగు తాండవిస్తున్నందున ప్రజారోగ్యంపై ప్రభావం పడుతోంది. తొలుత మురుగు కాలువలపై సిమెంటు పలకలు అమర్చి జాగ్రత్తలు చేపట్టేవారు.


నరసన్నపేట కళాశాల కూడలిలో ప్రధాన రహదారిపై నిలిచిన నీరు

అయితే నిర్వహణకు వచ్చేసరికి ఈ విధానం మరింత తలనొప్పిగా మారింది. కాలువలపై పలకలు అమర్చడం ద్వారా ఆక్రమణలకు తావిస్తోందే తప్ప పెద్దగా ఫలితం చేకూరడం లేదు. ఈ నేపథ్యంలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

136 కిలోమీటర్ల పరిధి: జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో పది గ్రామపంచాయతీలను ఎంపిక చేసి భూగర్భ మురుగు నీటి వ్యవస్థ నిర్మాణానికి ప్రభుత్వం ముందుకొచ్చింది. జిల్లాలోని 136.66 కిలోమీటర్ల పరిధిలో నిర్మాణ పనులకు రూ.34.56 కోట్లు కేటాయించింది. నిధుల్లో 70 శాతం ఉపాధిహామీ పథకం, 10 శాతం గ్రామ పంచాయతీ 14వ ఆర్థిక సంఘం, మరో 20 శాతం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖ భరిస్తాయి. 10 గ్రామ పంచాయతీలకు రూ.24.20 కోట్లు ఉపాధిహామీ పథకం నిధులు, రూ.3.45 కోట్లు గ్రామ పంచాయతీలకు చెందిన 14వ ఆర్థిక సంఘం నిధులు, రూ.6.91 కోట్లు గ్రామీణాభివృద్ధిశాఖ ఖర్చు చేయనున్నాయి.

రెండేళ్లుగా ఎదురుచూపులు: జిల్లాలోని నరసన్నపేట మేజరు పంచాయతీతోపాటు జలుమూరు మండలం సైరిగాం గ్రామపంచాయతీల్లో భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణానికి 2015లో ప్రభుత్వం రూ.8.85 కోట్లు మంజూరు చేసింది. అయితే ఇప్పటివరకు పనులు ప్రారంభం కాలేదు. గత రెండేళ్లుగా నరసన్నపేట పంచాయతీ పరిధిలో కాలువల నిర్మాణం చేపట్టలేదు. దీంతో ఎక్కడ మురుగు అక్కడే అన్న చందంగా పరిస్థితి నెలకొంది. రహదారుల నిర్మాణం చకచకా సాగుతున్నా మురుగుకాలువలు అధ్వానంగా ఉండడంతో అపారిశుద్ధ్యం తాండవిస్తోంది. గతేడాది మార్చిలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణ పనులకు స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ప్రారంభోత్సవం చేసిన విషయం తెలిసిందే.

ఎంతో మేలు: భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణంతో గ్రామపంచాయతీలకు ఆర్థికంగా ఎంతో ఉపశమనంగా ఉంటుంది. ప్రత్యేక గొట్టాలను భూగర్భంలో ఏర్పాటు చేసి, ఇళ్ల నుంచి నేరుగా భూగర్భ మురుగునీటి వ్యవస్థలోకి మురుగునీరు చేరడం ద్వారా ఎక్కడా నీరు నిలిచిపోదు. పైగా దుర్గంధభరిత వాతావరణం లేకుండా ప్రజారోగ్యం మెరుగుపడుతుంది. ఇక నిర్వహణ వ్యయం కూడా తక్కువే. ఎక్కువ మంది పారిశుద్ధ్య సిబ్బంది అవసరం లేకుండా నేరుగా గ్రామ పొలిమేర్లకే మురుగునీరు చేరుతుంది. వ్యవస్థ నిర్మాణ సమయంలోనే తడి, పొడిచెత్త వేరుచేయడం, మురుగునీటిని శుభ్రం చేయడం తదితర చర్యలు పొందుపరిచేందుకు అవకాశముంది. తద్వారా రహదారులకు నష్టం వాటిల్లకుండా దీర్ఘకాలం పాటు మన్నుతాయి.

ఎంపికైన పంచాయతీలివి: జిల్లాలో భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణానికి పది గ్రామపంచాయతీలు సమాయత్తమవుతున్నాయి. శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి గార మండలం అంపోలు, నరసన్నపేట నియోజక వర్గంలో జలుమూరు మండలం చల్లవానిపేట, ఆమదాలవలస నియోజకవర్గంలో పొందూరు పంచాయతీని ఎంపిక చేశారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలో కవిటి, పాలకొండ నియోజకవర్గంలో సీతంపేట, పలాస నియోజవకర్గంలో మందస, పాతపట్నం నియోజకవర్గంలో పాతపట్నం, రాజాం నియోజకవర్గంలో పొగిరి, ఎచ్చెర్ల నియోజవర్గంలో జి.సిగడాం, టెక్కలి నియోజకవర్గంలో సంతబొమ్మాళి పంచాయతీలు ఎంపికయ్యాయి.


ఇలా భూగర్భ మురుగునీటి నిర్మాణానికి అమరిక

పారిశుద్ధ్యం మెరుగు: ప్రతి గ్రామపంచాయతీ ఇకపై భూగర్భ మురుగునీటి వ్యవస్థ నిర్మాణానికి సమాయత్తం కావాలి. ఈ విధానంతో పారిశుద్ధ్య నిర్వహణ వ్యయం తగ్గుతుంది. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుపడుతుంది.

-బి.కోటేశ్వరరావు, జిల్లా పంచాయతీ అధికారి

వంశధార ఈఈగా శేఖర్



టెక్కలి, న్యూస్‌టుడే: వంశధారశాఖ ఈఈగా బి.శేఖర్ నియమితులయ్యారు. ఈమేరకు సోమవారం మధ్యాహ్నం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఆఫ్‌షోర్ ప్రాజెక్టు డీఈగా పనిచేస్తున్న ఆయనకు ప్రభుత్వం పదోన్నతి కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.


ఈపీడీసీఎల్ ఎస్.ఇ. సత్యనారాయణకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

ఒప్పంద కార్మికుల్ని క్రమబద్ధీకరించకుంటే సమ్మె

గుజరాతీపేట (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులందర్నీ ఈ ఏడాది సెప్టెంబరు 30 నాటికి క్రమబద్ధీకరించకుంటే 30 తరువాత ఏ రోజు నుంచైనా నిరవధిక సమ్మెలో పాల్గొంటారని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.గోవిందరావు హెచ్చరించారు. సోమవారం శ్రీకాకుళంలోని ఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కార్యాలయం వద్ద యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఎస్.ఇ. దత్తి సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కె.వి.కృష్ణారావు, పి.వి.రమణమూర్తి, కుమారస్వామి, సుదర్శనరావు, ఆనంద్, శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంను ప్రజలు విశ్వసించారు

ఎంపీ రామ్మోహన్‌నాయుడు, మాజీ మంత్రి గుండ


ఏడు రోడ్ల కూడలిలో బాణసంచా కాల్చుతున్న మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, తెదేపా నాయకులు

గుజరాతీపేట (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పయనింపజేయడంతో పాటు ఆర్థిక సమస్యలు వెంటాడుతున్నప్పటికీ మడమ తిప్పకుండా అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని నంద్యాల నియోజకవర్గ ప్రజలు విశ్వసించి ఘనమైన తీర్పు చెప్పారని.. ఇది వైకాపా నేతలకు చెంపపెట్టని పార్లమెంటు సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడు, తెదేపా జిల్లా అధ్యక్షురాలు గౌతు శిరీష, మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ, అన్నారు. కర్నూలు జిల్లా నంద్యాలలో తెదేపా అభ్యర్థి విజయం సాధించడంతో సోమవారం తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు శ్రీకాకుళం నగరంలోని ఏడురోడ్ల కూడలిలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిపై వైకాపా అధినేత జగన్మోహన్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు ప్రజలు తగు విధంగా బుద్ధిచెప్పారని అన్నారు. నీతి నిజాయతీలకు కట్టుబడి రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న చంద్రబాబునాయుడిపై ఇష్టారాజ్యంగా మాట్లాడటాన్ని ప్రజలు జీర్ణించుకోలేక భారీ ఆధిక్యంతో గెలిపించారన్నారు.

వానలోనూ సంబరాలు

ప్రతిష్ఠాత్మకమైన నంద్యాల ఉప ఎన్నికలో తెదేపా విజయం సాధించడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు మాజీ మంత్రి గుండ అప్పలసూర్యనారాయణ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సందడి చేశారు. భారీ వర్షం కురుస్తున్నా లెక్క చేయకుండా సంబరాలు నిర్వహించి.. మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు మెట్ట సుజాత, తెదేపా నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్, తెదేపా లోన్స్ కమిటీ కన్వీనర్ ఎస్.వి.రమణమాదిగ, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ గుమ్మా నాగరాజు,.రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ ఇప్పిలి తిరుమలరావు, తెదేపా న్యాయ విభాగం సభ్యుడు వాన కృష్ణచంద్, పార్టీ నాయకులు చౌదరి బాబ్జీ, డాక్టర్ జామి భీమశంకర్, గుత్తు చిన్నారావు, ఇప్పలి శివ, తెలుగు యువత నగర అధ్యక్షుడు బస్వా రాజేష్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.